ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి



కలెక్టర్ సిక్తాపట్నాయక్ 16లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 35

సహర్

ఉ॥ 04 : 33




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 16, ఏప్రిల్, 2023 16 పేజీలు


# కదం తొక్కిన కాషాయదళం







- ఓరుగల్లుకు భారీగా తరలివచ్చిన బిజెపి శ్రేణులు
- కేయూ నుండి భారీ ర్యాలీ
- బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో కేయూలో నిరసన
- బీజేపీ దిష్టిబొమ్మ దహనం - నేతల అరెస్ట్

2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి - హన్మకొండ:**

శనివారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ భారీ ర్యాలీకి వేలాదిగా తరలివచ్చిన నిరుద్యోగ యువత కదం తొక్కారు. హనుమకొండ కేయు జంక్షన్ నుండి ప్రారంభమైన భారీ ర్యాలీలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌తో పాటు, బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కే.లక్ష్మణ్, ఎమ్మెల్యేలు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్‌లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కారక్రమానికి కదలి వచ్చిన పార్టీ శ్రేణులతో హనుమకొండ నగరమంతా కాషాయమైంది. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజిపై తెలంగాణ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని నిరిసిస్తూ తెలంగాణ రాష్ట్రష ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మరోవైపు బీజేపీ చేపట్టిన నిరుద్యోగ మార్చ్‌ను నిరసిస్తూ బిఆర్ఎస్‌వి ఆధ్వర్యంలో కేయూలో బీజేపీ దిష్టిబొమ్మను దహనం చేయడంతో నగరంలో స్వల్ప ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కాగా హనుమకొండ అంబేద్కర్ చౌరస్తాలో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బిజిపి రాష్ట్ర చీఫ్ బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

# దొంగలున్నారు జాగ్రత్త

- దొంగలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- ఊరెళ్లే ముందు పోలీసులకు చెప్పివెళ్లండి
- మీ ఇంటికి భద్రత కల్పిస్తాము
- ప్రజలకు పోలీసుల సూచన



2లో..

**జనగామ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**

జనగామ జిల్లాలో వరుసగా జరుగుతున్న దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వేసవిలో విహారయాత్రలు, ఊళ్లకు వెళ్లితే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వెస్‌జోన్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. వేసవిలో ఎండలు ఎంతగా బెంబేలెత్తిస్తాయో అదే తరహాలో దొంగలు కూడా అదేవిధంగా చెలరేగుతున్నారు. ఏడాదిలో జరిగే చోరీల్లో ఎండకాలం రెండు మూడు నెలలు జరిగేవే అధికం.

# భూమి కోసం గిరిజన రైతుల ఆందోళన

- తహశీల్దార్ కార్యాలయం ముందు బైఠాయింపు
- నచ్చజెప్పిన పోలీసు అధికారులు



2లో..

# కదం తొక్కిన కాషాయదళం

(మొదటి పేజీ తరువాయి..)

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు, ఉద్యోగులు, సబ్బండ వర్గాలు కొట్లాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్లు, లేవు. నిధులు, ఉద్యోగాలు లేక ఓవైపు తెలంగాణ ప్రజలు అలమటిస్తూంటే కేసిఆర్ కుటుంబానికి మాత్రం కొలువులు వచ్చాయని బండి సంజయ్ కేసిఆర్ కుటుంబ పాలనపై నిప్పులు చెరిగారు. సుమారు 1200ల మంది విద్యార్థుల ఆత్మబలిదానాలతో గద్దెనెక్కిన కేసిఆర్ తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని విస్మరించి కమీషన్ల పేరుతో లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించడమే కాకుండా తెలంగాణలోని ఆర్థిక వనరులను నిలువు దోపిడి చేస్తున్నారని ప్రశ్నించే గొంతుకలను ప్రతిపక్షాలను అణిచివేయడమే లక్ష్యంగా కేసిఆర్ రజాకార్లను తలపించే విధంగా పరిపాలనను కొనసాగిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజలను ముఖ్యంగా నిరుద్యోగులను సీఎం కేసిఆర్ దగా చేశారని ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఇటీవల జరిగిన టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి వ్యహారంపై మొట్టమొదటిగా బిఆర్ఎస్ పార్టీ తండ్రి కొడుకుల లీకేజి వ్యవహారాన్ని బయటకి తీసి నిరుద్యోగుల పక్షాన పోరాటం కొనసాగిస్తుంటే తెలంగాణ రాష్ట్రంలో బిజెపికి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక పోలీసు యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకొని తమపై తప్పుడు కేసులు పెట్టి జైలులో పెడుతున్నారని పోలీసు యంత్రాంగాన్ని పావుగా వాడుకొని తమను బయపెడితే బయపడేది లేదని ఎన్ని కేసులైనా భరిస్తామని రాభోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో కాశాయ జెండా ఎగురడం ఖాయమని బండి సంజయ్ అన్నారు. ప్రధాన మంత్రి మోడి పథకాలను తెలంగాణ రాష్ట్రంలో ప్రవేశపెడుతుంటే అట్టి పథకాలను తమ ఖాతాలో వెసుకొని తెలంగాణ రాష్ట్ర ప్రజలను మభ్యపెడుతున్నారని కొత్త రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయకుండా రేపు మాపు అంటూ ఏళ్ల తరబడి కాలయాపన చేసినా తెలంగాణ యువత ఓపిక పట్టారని బండి అన్నారు. డీఎస్సీ కోసం ఏళ్లకు ఏళ్లు ఎదురు చూసిన కేసిఆర్ ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. రెండో సారి అధికారంలోకి వచ్చిన తర్వాతనైనా ఉద్యోగాలు భర్తీ చేస్తారని ఆశతో ఎదురు చూసిన నిరుద్యోగ యువతను కేసిఆర్ ప్రభుత్వం నిండా ముంచిందని ఇటీవల జరిగిన పోటీ పరీక్షల్లో లీకేజిల వ్యవహారం 30ల మంది నిరుద్యోగుల పాలిట శాపమైందని ప్రశ్నపత్రాల లీకేజి వలన నిరుద్యోగ యువత ఆశలను నిలువునా కూల్చివేసిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ తీరు నిరుద్యోగులను ఎగతాలి చేసిందని బండి సంజయ్ మండిపడ్డారు. కనీస ప్రమాణాలు విస్మరించి లీకేజి పర్వానికి తెరతీసిన కేసిఆర్ కుటుంబం జరిగిన తప్పులను సరిదిద్దుకోకుండా ఇదంతా సర్వ సాదారణం అంటుంటే నిరద్యోగ యువత ఊరుకోదని ప్రతి నిరుద్యోగ యువకుడు ప్రభుత్వంపై సమర శంకరం మోగించడానికి సిద్దం కావాలని ఈ సందర్భంగా బండి పిలుపునిచ్చారు. లీకేజికి కారణమైన ఐటి శాఖ మంత్రినివెంటనే బర్తరాఫ్ చేయాలని టీఎస్పీఎస్సీని రద్దు చేయాలన్నారు. నిరుద్యోగులకు భరోసానివ్వకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ రాజకీయాలు చేస్తున్నారన్నారు. ప్రధాని నరేంద్రమోడి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ క్యాలెండర్‌ను విడుదల చేసి యూపీఎస్సీతో సహా అనేక పోటీ పరీక్షలను పకడ్బందీ నిర్వహిస్తూ ఉద్యోగాలను భర్తీ చేస్తుందని బండి వివరించారు. ప్రతి నెల సగటును 75వేల ఉద్యోగాలను భర్తీ చేస్తూ మూడు నెలలల్లో 2లక్షల 16వేల మందికి పైగా నియమకాలను కేంద్రం అందజేస్తే అందులో పదిశాతం కూడా ఉద్యోగాలను కేసిఆర్ ప్రభుత్వం భర్తీ చేయడం లేదని బండి ఎద్దేవ చేశారు. ప్రశ్నిస్తే బెదిరింపులు.. కేసులు.. జైల్లు అంటూ ప్రజా ఉద్యమాలను అనిచివేయాలని చూస్తే తెలంగాణ నిరుద్యోగ యువత కేసిఆర్ కుటుంబం భరతం పట్టే రోజులు వచ్చాయని తెలంగాణ ప్రజలు చైతన్యవంతులు, ఉద్యమకారులని కేసిఆర్ గుర్తుంచుకోవాలని కేసిఆర్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ హెచ్చరించారు. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజిలో ప్రభుత్వ పెద్దల పాత్ర లేకపోతే వారు సుద్దపూసలైతే హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్‌ను రద్దు చేయకుండా దొంగ చేతికే తాలం చేయి ఇచ్చినట్లుగా లీకేజి కారకులతోనే తిరిగి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం సిద్దడపతుందని అధికారం తమ చేతిలో ఉందని ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తే నిరుద్యోగ యువత భరించబోదని బండి సంజయ్ హెచ్చరించారు. తప్పు చేసిన వారిని సమాజం ముందు నిలబెట్టే సమయం ఆసన్నమైందని చారిత్రాత్మకమైన పోరుగల్లు అయిన ఓరుగల్లు నుంచే నిరుద్యోగ యువత గర్జించాలని, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా కుటుంబ నియంతృత్వ రాచరికమైన కేసిఆర్ పాలనకు స్వస్తి పలకాలని అందుకు నిరుద్యోగ యువత ముందుండాలని రాభోయే రోజుల్లో త్వరలో జరగభయే రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో తెలంగాణలో కాశాయం జెండా ఎగురుతుందని బిజెపి అధికారంలోకి రాగానే తొలి రోజు ఖాళీ పోస్టుల భర్తీపై తొలి సంతకం చేస్తామని ఓరుగ్లు సాక్షిగా హామీస్తున్నా అన్నారు. కేటిఆర్ బర్తరఫ్ చేసే వరకు పోరాడుతామన్నారు. ప్రతిపక్షాలపై ఉద్యమకారులపై ముఖ్యంగా తెలంగాణ ప్రజల పాక్షాన పోరాడుతున్న మాపై పెట్టిన కేసులు, దాడులకు ఇంతకింతా కేసిఆర్ కుటుంబం అనుభవిస్తుందని బండి సంజయ్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఉద్యమాలకు నిలయమైన తెలంగాణ రాష్ట్రానికి రోల్‌మాడల్‌గా ఉన్న పోరాటాల గడ్డ అయిన ఓరుగల్లు నుండే కేసిఆర్ అవినీతి నియంత కుటుంబ సర్కార్‌కు నంది పలకాలని ఇప్పటికైన ప్రభుత్వ ఉద్యోగాల అన్నింటికి నోటిఫికేషన్లు ఇవ్వాలని గతంలో కేసిఆర్ ఇచ్చిన నిరుద్యోగ బృతి హామీ కేసిఆర్ నెరవేర్చాలని 30లక్షల మందికి ప్రతి ఒక్కరికి లక్ష చొప్పున నష్టపరిహారం చెల్లించాలని బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నేతలు గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి, రాకేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు ఎం.ధర్మారావు, పులి శ్రీధర్, హనుమకొండ బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మతో పాటు బిజెపి, బెజెవైఎం యువమోర్చా నేతలు, బిజెపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

### భారీ పోలీస్ ప్రహారా మధ్య నిరుద్యోగ మార్చి ర్యాలీ...

శనివారం హనుమకొండ నగరంలో బిజెపి ఆధ్వర్యంలో కదం తొక్కుతున్న బిజెపి మార్చ్‌లో వేలాదిగా పాల్గొన్న బిజెపి శ్రేణులు అవాంచనీయన సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తగా నగరసీపీ రంగనాథ్ ఆధ్వర్యంలో హనుమకొండ నగరమంతా ర్యాలీ, జరిగే ప్రాంతమంతా పోలీస్ భారీ ప్రహారాతో నిండిపోయింది. గతంలో ఎన్నడు లేని విధంగా వేలాది మంది పోలీసుల ప్రహారాలో హనుమకొండ భారీ బహిరంగ సభలో పోలీసులు భారీ ఎత్తున మొహరించారు. ఇటీవల పదో తరగతి పేపర్ లీకేజిలో బండి సంజయ్ అరెస్టు విడుదల అనంతరం జరిగిన నిరుద్యోగ మార్చి ర్యాలీ, భారీ బహిరం సభ సీపీ కార్యాలయం ఆనుకొని ఉన్న హనుమకొండ అంబేద్కర్ చౌరస్తాను బిజెపి ఎంచుకోవడం యూనివర్సిటీ చౌరస్తా నుండి సీపీ కార్యాలయం మీదుగా ర్యాలీ చేపట్టడం, వరంగల్ సీపీ బండి సంజయ్ మధ్య మాటల యుద్దం జరగడంతో వరంగల్ పోలీస్ కమీషన్ కార్యాలయం వైపు ర్యాలీ దూసుకొస్తుందేమోనని..? అవాంచనీయ సంఘటనలు జరుగుతున్నాయని పోలీసులు భారీ ఎత్తున మొహరించడం సభ ప్రాంగణమంతా వేలాదిగా పోలీసులు నిండిపోవడాన్ని నగర ప్రజలను ఆశ్చర్యానికి గురిచేసింది.

### కేయూ మొదటి గేటువద్ద బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్‌వీ నాయకులు

నిరుద్యోగ భరోసా సభ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ దిష్టిబొమ్మను కేయూ బీఆర్ఎస్‌వీ నాయకులు మొదటి గేటువద్ద దగ్ధంచేశారు. ఈసందర్భంగా కేయూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలంటు ప్రజలనుమభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలనుమోసం చేశారన్నారు. మోసపూరిత బీజేపీకి నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేవలం రాష్ట్రంలో కేంద్ర సహకారం లేకపోయినా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక, రాష్ట్రంలో అశాంతి రేపే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదన్నారు. పదవ తరగతి పరీక్షల మాల్‌ప్రాక్టీస్ కేసులో అడ్డంగా బుక్కైన బండిసంజయ్ కి నిరుద్యోగుల గురించి ఏం తెలుస్తుందని ఫైర్ అయ్యారు. బండి సంజయ్ సభను అడ్డుకుంటామన్నారు. బీఆర్ఎస్‌వీ విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసి ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

# దొంగలున్నారు జాగ్రత్త

(మొదటి పేజీ తరువాయి..)



సెలవుల్లో విహారయాత్రలు, పుణ్యక్షేత్రాలకు వెళ్లడం, వివాహ శుభకార్యాలయాలకు ఇంటిల్లిపాది వెళ్లడమే దొంగలకు పెట్టుబడి. అదనుకోసం ఎదురుచూసేవారు అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. పగటి వేళ రెక్కీనిర్వహించి రాత్రిళ్లు దోపిడీలకు దిగుతున్నారు. ఇది ప్రతియేటా జరిగేదే కానీ నోట్లరద్దువల్ల వ్యాపారాలు సన్నగిల్లాయి. రోజువారీ కూలీనాలీ చేసుకుని పొట్టపోసుకునే వారికి పనిదొరకడం దుర్లభమైంది. ఇటువంటి పరిస్థితుల్లో నగరంలో దొంగతనాలు పెరుగుతున్నాయని పోలీసులు తెలియచేస్తున్నారు.

### తీసుకోవాల్సిన జాగ్రత్తలు..:

వేసవిలో విహారయాత్రలు, ఊళ్లకు వెళ్లుతున్నందున ఆభరణాలను, నగదును బంధువుల ఇంట్లోగానీ, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని, ఇంటికి తాళం వేసిన తరువాత సరిగా పడిందో లేదోనని చెక్ చేసుకోవాలని, తాళం వేసినట్లు బయటకు కనపడకుండా ఇంటి ప్రధాన ద్వారానికి కర్టెన్‌ఉండేవిధంగా చూసుకోవాలని, ఇంట్లో మనుషులున్నారని భ్రమించడానికి ఇంట్లో చిన్నబల్బు వెలిగేలా చూడాలని, ఇంటి గేటుకు తాళాన్ని ముందు నుంచి కాకుండా గేటుకు వెనక పక్కవేయాలి. ఇంటిని కనిపెట్టుకుని ఉండమని చుట్టు పక్కల వారికి చెప్పాలని, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నట్లు గుర్తిస్తే 100డయల్‌కు చేస్తే నిముషాల్లో పోలీసులు ముందుంటారని తెలిపారు. వేసవిలో వేడినుంచి ఉపశమనం కోసం డాబాపై నిద్రించే సమయాల్లో కనీసం ఒక్కరైనా ఇంట్లో ఉండేలా లేదా తాళం వేసి ఉంటే తగిన నిఘా పెట్టుకుని ఉండాలన్నారు. ఊరెళ్లే ముందు పోలీస్‌స్టేషన్‌లో రిజిష్టర్‌లో పేరు, ఇంటి అడ్రస్ నమోదు చేయించుకోవాలని, ఇలా ముందస్తు సమాచారంతో పోలీసులు అదనపు గస్తీ ఏర్పాటు చేస్తారని తెలిపారు.

### పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వండి..:

ఊరెళ్లేటప్పుడు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇచ్చి వెళ్లాలని, ఎన్నిరోజులు ఊరెళ్లుతున్నారు, ఎప్పుడు వస్తారు అని ముందుగానే పోలీస్‌స్టేషన్‌లో తెలియచేస్తే మీ ఇండ్ల వద్ద గస్తీని ముమ్మరం చేస్తారన్నారు. విలువైన ఆభరణాలు, నగదునుజాగ్రత్తగా భద్రపర్చుకోవాలని, బ్యాంక్‌లాకర్లలోగానీ బంధువుల ఇళ్లలో గానీ భద్రపర్చుకోవాలన్నారు.

### మారణాయుధాలతో సంచరిస్తున్న దొంగలపట్ల అప్రమత్తంగా ఉండాలి..:

కొద్దిరోజులుగా జనగామ జిల్లాకేంద్రంలో జరుగుతున్న వరుస దొంగతనాలతో ప్రజలు భయాందోళనలు చెందుతుండగా, గస్తీల్లో రాత్రిపూట దొంగతనాలు చేసే ముఠా సభ్యులు మారణాయుధాలతో సంచరిస్తుండడం సీసీ పుటేజీల్లో లభ్యం కావడంతో పోలీసులు అప్రమత్తమై దొంగలముఠాపట్ల జాగ్రత్త వహించాలని, సీసీపుటేజీల్లో లభించిన ఆధారాలపట్ల ముఠాసభ్యులను గుర్తించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు, అలాగే ప్రజలు మారణాయుధాలతో తిరుగుతున్న దొంగలపట్ల అప్రమత్తత వహించాలని, సీసీపుటేజీలో ఉన్న వ్యక్తులు కనిపించిన యెడల పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# భూమి కోసం గిరిజన రైతుల ఆందోళన

**గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త**

పట్టణంలోని చంద్రుగూడెం ప్రాంతంలో ఏకలవ్య గిరిజన ఆదర్శ గురుకులం కొరకు కేటాయించిన స్థలం వ్యవహారం మరోమారు వివాదాస్పదమైంది. ఆ భూమి తమేదనంటూ అదే ప్రాంతానికి చెందిన గిరిజన రైతులు మళ్లీ ఆందోళనకు దిగారు. అనేక సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని గురుకుల పాఠశాలకు కేటాయించవద్దంటూ తాళ్లతండా, సూక్యతండాలకు చెందిన గిరిజన కుటుంబాల వారు గత సంవత్సర కాలంగా అభ్యంతరం చెపుతున్న విశయం తెలిసిందే. చంద్రుగూడెం ప్రాంతంలోని 298/1 సర్వే నంబర్‌లో ఉన్న తొమ్మిదెకరాల భూమిని ఏకలవ్య పాఠశాల కొరకు రెవెన్యూ అధికారులు కేటాయించిన క్రమంలో ఈ వివాదం మొదలైంది. ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న ఈ భూమిని రెండు సంవత్సరాల క్రితం సర్వే జరిపి హద్దులు నిర్ణయించినట్లుగా రెవెన్యూ అధికారులు చెపుతుండగా అప్పటి నుండి అటు గిరిజన రైతులు, రెవెన్యూ అధికారుల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది. ఎట్టకేలకు వారం రోజుల క్రితం తహసిల్దార్ అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో గురుకులం అధికారుల సమక్షంలో ఈ భూమి చుట్టు పిల్లర్లు నాటి పెన్సింగ్ ఏర్పాటు చేసి వారికి అప్పగించారు. ఆ సమయంలో రైతులు పనులను అడ్డుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి మరీ పనులు చేపట్టారు. ఆ తర్వాత రెవెన్యూ సిబ్బందిని, గురుకులం సిబ్బందిని భూమి వద్ద కాపలా ఉంచారు. కాగా తమకు అన్యాయం జరుగుతున్నదంటూ సంబంధిత గిరిజనులు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆశ్రయించారు. నాలుగు రోజుల క్రితం పెన్సింగ్ కూడా ధ్వంసం చేసారు. దీనిపై గురుకులం ప్రిన్సిపాల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు కూడా నమోదు చేసినట్లు తెలుస్తున్నది. ఈ వ్యవహారం ఇలా ఉండగానే శనివారం తాళ్లతండా, సూక్యతండా గిరిజన కుటుంబాలు ఆందోళనకు దిగాయి. తహసిల్ కార్యాలయం ముందు బైఠాయించి నిరసనకు దిగారు. విశయం తెలుసుకున్న స్థానిక

సిఐ యాసిన్, ఎస్ఐ రాణాప్రతాప్‌లు తహసిల్ కార్యాలయానికి చెరుకొని గిరిజన రైతులతో మాట్లాడి వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేసారు. సమస్యను



ఉన్నతాధికారుల ధృష్టికి తీసుకువెళతామని చెప్పి వారిచేత ఆందోళన విరమింపజేసారు. గత కొన్ని సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని రెవెనూ ్య అధికారులు గురుకులం కొరకు కేటాయించడం వల్ల తమకు అన్యాయం జరుగుతున్నదని, అధికారులు పునరాలోచించి తమను ఆదుకోవాలని రైతులు లాలు, వాల్య విజ్ఞపి ్త చేసారు. ఇదిలా ఉండగా గురుకులం కొరకు కేటాయించిన స్థలం చుట్టూ పెన్సింగ్ ఏర్పాటు చేయడానికి రూ.2 లక్షలు వెచ్చించడం జరిగిందని, దానిని ధ్వంసం చేయడం వల్ల అదంతా నష్టపోవాల్సి వచ్చిందని గురుకులం ప్రిన్సిపాల్ ఆవేదన వ్యక్తం చేసారు. జరిగిన సంఘటనను జిల్లా కలెక్టర్ ధృష్టికి తీసుకువెళ్లినట్లు ఆయన తెలిపారు.

# చలివేంద్రం ప్రారంభం..

## -మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి సౌజన్యంతో మరో రెండు చలివేంద్రాలు
## -చలివేంద్రాన్ని ప్రారంభించిన కార్పొరేటర్‌లు, మిత్రమండలి సభ్యులు



**కరీంనగర్‌టౌన్, ప్రభాతవార్త :** ఎండల తీవ్రతను దృష్టిలో పెట్టుకుని ప్రయాణీకుల ఇబ్బందులను తెలుసుకున్న మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి కరీంనగర్‌లోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఇటీవల కోర్టు చౌరస్తాలో, శనివారం ఎస్‌ఆర్‌ఆర్ కళాశాల వద్ద, నాక చౌరస్తా వద్ద చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జయపాల్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఇలా నగరంలోని 15 చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని జయపాల్‌రెడ్డి తెలియజేశారు. కరీంనగర్ ఎస్‌ఆర్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల బస్టాఫ్ వద్ద మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డి సౌజన్యంతో మిత్రమండలి ఆధ్వర్యంలో మరో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని శనివారం స్థానిక కార్పొరేటర్ బండ సుమా రమణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ .. డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులే కాకుండా, ప్రయాణి కులు ఈ చలివేంద్రాన్ని వినియోగించుకోవాలని సూచించారు. కరీంనగర్ నియోజకవర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేస్తున్న మైత్రి గ్రూప్ చైర్మన్ కొత్త జయపాల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలోను మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కరీంనగర్ నాకా చౌరస్తాలో కొత్త పయపాలన్న మిత్రమండలి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సవేరా ఆరిఫ్ జాబ్రీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైత్రి ఛానల్ ఎండీ సుజన్‌రావు, మిత్రమండలి సభ్యులు అక్కినపల్లి నాగరాజు, వెంకట్‌రెడ్డి, అనితరెడ్డి, అడిచర్ల శ్రీనివాస్, వైద రామానుజం, వాసనేని శ్రీనివాస్, బీరెడ్డి కర్ణాక్షర్‌రెడ్డి, శేఖర్, కిషన్, శ్రీకాంత్, మిత్రమండలి సభ్యులు గుర్రం రాజిరెడ్డి, కరీం, అయూబ్ ఓ సామా, అంజర్‌లాలు, మాజీ కార్పొరేటర్ లింగంపెల్లి శ్రీనివాస్, సవేరా టీం సభ్యులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం టిడబ్ల్యూజేఎఫ్ సంతకాల సేకరణ



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ కమిటీ(టిడబ్ల్యూజేఎఫ్) పిలుపుమేరకు ఈనెల 17న జిల్లా వ్యాప్తంగా అన్ని మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల్లో జర్నలిస్ట్‌ల సంతకాల సేకరన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కొమ్మెర తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్‌లోని యూనియన్ కార్యాలయంలో సన్నాహాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టుల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. గత తొమ్మిది సంవత్సరాలనుండి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తానని చెప్పి, నాన్చుడు ధోరణిని అవలంభిస్తుందని అన్నారు. ఈ నేపథ్యంలో ఈనెల 17 సోమవారం రోజున సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామనీ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పాల్గొని సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నల్లగొండ సత్తయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గాదె కరుణాకర్‌రావు, జిల్లా జాయింట్ సెక్రటరీ నరేష్, యూనియన్ సభ్యులు రాంప్రసాద్, సంపత్, శంకర్‌పాల్గొన్నారు.

# గొప్ప వీరయ్యపై రౌడీషీట్ నమోదు చేయాలి : పగిడిపల్లి వెంకటేశ్వర్లు



**మంగపేట ఏప్రిల్15, ప్రభాతవార్త** మంగపేట మండల కేంద్రంలో నిర్మించబోయో అంబేద్కర్ విగ్రహం విషయంలో గొప్ప వీరయ్య అనే ప్రభుత్వ ఉపాధ్యాయుడిని అంబేద్కర్ సంఘం ధళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రశ్నించినందుకు తనపై తప్పుడు ప్రకటనలు చేస్తూ మానాయకులకు ఫోన్ ద్వారా బెదిరిస్తున్నారని గొప్ప వీరయ్య ఆగడాలు ఆపాలని శనివారం ఒక ప్రకటనలో పగిడిపల్లి వెంకటేశ్వర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు.

శుక్రవారం అనేక పత్రికల్లో గొప్ప వీరయ్య ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఇతరుల నుండి ఇంటి స్థలాన్ని అక్రమంగా ఆక్రమించానని తప్పుడు ప్రకటన చేశారని ఆప్రకటన అంతా అసత్యమని గత 35సంవత్సరాలుగా ప్రజా సేవలో ఉండి ప్రజల మద్దతుతో పలు పదవులు పొందానని ఇప్పటి వరకు ప్రజా జీవితంలో అంబేద్కర్ మార్గాన్ని ఎంచుకునాన్నని ఏనాడూ నాజీవితంలో తప్పు చేయకుండా క్రమ శిక్షణతో నిస్వార్ధంగా బ్రతుకుతున్నానని నాకు ప్రభుత్వం కేటాయించిన ఇంటి స్థలంపై మాట్లాడే అర్హత వీరయ్యకి లేదని, నాకుటుంబ సామాజిక పరిస్థితుల వల్ల నావిజ న్నప్తి మేరకు 2017సంవత్సరంలో అధికారులు ఆఇంటి స్థలాన్ని నా పరిస్థితులను పరిశీలించి సర్వే చేసి నల్లా మ్యాప్‌తో పంచనామా చేసి పూర్తి హక్కులు హద్దులను కేటాయించారని నాకు స్వాధీనం చేశారు. అంతేగాని తానపై ఆరోపనలు అవాస్థవం నాఇంటి స్థలంపై వ్యక్తిగత నోటీసులు ఇప్పి ంచినందుకుగాను ఇంటి స్థలానికి సంబందించి పత్రాలను సంబందిత అధికారులకు అందజేయడం జరిగిందని, నీబెదిరింపులకు బయపడేది లేదని నీవు ఈమండలంలో కాకా మిగతా మండలాల్లో ప్రజలను బెదిరిస్తూ భూదందాలు సెటిల్‌మెంట్లు చేస్తూ భూతగాధాల్లో తల దూర్చి చట్టాలను అడ్డం పెట్టుకుని ఏక పక్షంగా చేరి డబ్బుల వసూళ్ళకు పాల్పడి అరాచకాలు చేస్తున్నావని, మంగపేట మండల గిరిజన, గిరిజనేతరులు అనే అంశం కోర్టు పరిధిలో ఉన్నప్పటికీ చట్టాల పేరుతో విద్వేశాలు, విసురుతున్నారు కోర్టు తీర్పు ఎవరికి అనుకూలంగా వచ్చినా అందరూ గౌరవించాల్సిదేనని గిరిజన హక్కులను చట్టాలను గరవించే తనపై అసత్యపు ఆరోపనలు చేయడం పద్దతి కాదని ఆయన అన్నారు. నీవు అంబేద్కర్‌పై చేసిన అనుచిత వ్యాక్యలను ప్రశ్నించిన ప్రజా సంఘాల నాయకులను 21మందిని నిషేంధించాలన్నారు. నీవే ఏమైనా రాజ్యాంగేతర శక్తివా, మాఫియా డాన్‌వా, నియంత్రుత్వ రాజువా ఏమిటి ఇది ప్రజాస్వామ్యం అని మర్చిపోకని మమ్ములను 21మందిని నిషేధించడం నీవల్ల కాదని ప్రజలందరూ నిన్ను తరిమి కొట్టడానికి సిద్దంగా ఉన్నారన్నారని గిరిజన మిత్రులు, మేధావులు, పెద్దలు అందరూ మాకు ఆత్మీయులే వారి పట్ల మేము ఎప్పుడూ సహృదయంతోనే ఉంటాము ప్రజల్లో ఉండే మేము ఎప్పుడూ గిరిజన నాయకులను గౌరవిస్తూనే ఉంటామని రాజ్యాంగ స్పూర్తిని మర్చి పోయి అనవసర గొడలు సృష్టిస్తున్నావని నీపద్దతీ మార్చుకో లేకుంటే ప్రజలు నిన్ను బహిష్కరించే రోజు వస్తుందని పగిడిపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. హెచ్చరిస్తున్నట్లు తెలిపారు.




# పల్లె ధవాఖానాలో పనుల పునరుద్ధరణ

### - 'వార్త' కథనానికి స్పందించిన ఎంపివో యాకయ్య



**చిన్నగూడూరు, ఏప్రిల్15, ప్రభాతవార్త**

చిన్నగూడూరు మండలకేంద్రంలోని పల్లెధవాఖానాలో పనులు పునరుద్ధరించారు. సమస్యల వలయంలో పల్లె ధవాఖానా అనే వార్త కథనంతో స్పందించిన అధికారులు శనివారం పనులు ప్రారంభించారు. నల్లాపైప్ లికెజితో కలుషితమవుతున్న నీటిని త్రాగి గ్రామస్థులు రోగాల బారిన పడుతున్నారనే ఆరోపణలతో సంబందిత అధికారులు స్పందించి వెంటనే సిబ్బందితో పైప్‌లికెజి కాకుండా మరామత్తు పనులు చేయించారు. దీంతో పలువురు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

# దోపిడి పాలనకు వ్యతిరేకంగా పోరాడాలి



**మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్15, ప్రభాతవార్త**

ప్రజావ్యతిరేక విధానాలు అమలుచేస్తూ కార్మికవర్గ మనుగడకు ముప్పు తెస్తున్న దోపిడి పాలకులకు వ్యతిరేకంగా పోరాడాలని ఐఎఫ్‌టియు జాతీయ అధ్యక్షులు సాదినేని వెంకటేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల రక్షణ కోసం, హక్కుల పరిరక్షణ కోసం, కార్మికుల మనుగడ కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. దేశంలో హిందుత్వ మతోన్మాద శక్తులు కులంపేర, మతం పేర కార్మికులలో చిచ్చుపెడుతున్నారని, తినె తిండి, కట్టె బట్ట మీద ఆంక్షలు విదించడం రాజ్యాంగం కల్పించిన వ్యక్తిగత స్వేచ్ఛ, స్వాతంత్రలకు వ్యతిరేకమైందని అన్నారు. హిందుత్వ ఫాసిజం, కార్మిక రంగంలో ప్రమాదంపై ఈ నెల 23న రాష్ట్రస్థాయి సదస్సు కేసముద్రంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఉపాధ్యక్షులు సీతారామయ్య, అనురాధ, విశ్వనాథ్, ఎం.శ్రీనివాస్, శివారపు శ్రీధర్, శివబాబు, రాసుద్దీన్, మదార్, రామ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇళ్ల స్థలాల కోసం ధర్నా

**కోరుట్ల, ప్రభాతవార్త**

పేద ప్రజలకుప 100గజాల ఇళ్ల స్థలాల కోసం సంగెం రోడ్ జమ్మిగద్దె వాగు వద్ద గత 6రోజులుగా సీపీఎం ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నా కార్యక్రమం ఉదయం 9గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు నిర్వహిస్తున్నారు. ఈ సదర్భంగా తిరుపతి నాయక్ మాట్లాడుతూ ఎప్పటి లాగే ఈ రోజు సైతం 4గంటల వరకు నిరసన కార్యక్రమం ముగించుకొని తన ద్విచక్రవాహనంపై కోరుట్లకు తిరిగి వెళ్తుండగా ఓ కౌన్సిలర్ భర్త సుమారు 20మందితో కలిసి తమపై కర్రలతో దాడి చేశారన్నారు. ఈ సంఘటనకు పాల్పడిన బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానిక పోలీసు స్టేషన్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

కాటారం వార్త

## నిరుద్యోగ మార్చ్‌కి తరలివెళ్లిన బిజేపి శ్రేణులు

*చిట్యాల, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



టిఎస్పీ పిఎస్సీ లీకేజీలను నిరసిస్తూ వరంగల్‌లో బిజేపి ఆధ్వర్యంలో చేపట్టిన నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి బిజేపి శ్రేణులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. మండలకేంద్రం నుండి బయలు దేరిన వాహన శ్రేణిని బిజేపి మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం పేపర్ లీకేజీలకు పాల్పడుతూ నిరుద్యోగుల జీవితాలతో ఆటాలాడుకుంటుందని ఆరోపించారు. ప్రభుత్వం స్పందించి నిరుద్యోగ భృతిని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. మండల నాయకులు రఘు, కుమారస్వామి, శ్రీకాంత్, రవీందర్, శ్రీనివాస్, సదానందం, సురేష్, ప్రవీణ్, బూత్ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభిమానులే నా ధైర్యం...

### -జిఎంఆర్ఎం ట్రస్ట్ ఛైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి

*భూపాలపల్లి రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని గండ్ర అభిమాని అయిన సాయి పటేల్‌కు చెందిన కేఫ్ సెంటర్‌కు జిఎంఆర్ ట్రస్ట్ ఛైర్మన్ గండ్ర గౌతమ్ రెడ్డి వెల్లి గండ్ర అభిమానుల కష్టసుఖాలను తెలుసుకొని వాళ్లకు మనోధైర్యాన్ని ఇస్తూ కేఫ్ సెంటర్‌లో టీ సేవించి కొంత సమయాన్ని అభిమానులతో గడిపారు. అనంతరం గండ్ర అభిమాని అయిన కేఫ్ యాజమాని యువజన నాయకుడైన గౌతమ్ రెడ్డిని శాలువాతో సత్కరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కటుకం జనార్ధన్, యూత్ అధ్యక్షుడు బుర్ర రాజు గౌడ్, యూత్ నాయకులు పోలవేణి మహేందర్, శ్రీకాంత్, చందర్, రాకేష్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న గండ్ర పద్మక్క

*గణపురం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని మజీదులో శనివారం ఇఫ్తార్ విందును ముస్లీం సోదరులు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా జడ్పీటీసీ గండ్ర పద్మ-సత్యనారాయణ రావు హజరై ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ..రంజాన్ మాసం పవిత్రమైనదని, మత సామరస్యానికి ఇది ప్రతీక అని వారన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దూడపాక శంకర్, వైస్ ఎంపిపి విడిదినేని అశోక్, కో-ఆప్షన్ సభ్యుడు చోటమియా, మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భువన సుందర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు ఒరుగంటి కృష్ణ, మండల సీనీయర్ నాయకులు గుర్రం సదానందం, కన్నెబోయిన కుమార్, దూడపాక దుర్గయ్య, శ్రీనివాస్ యాదవ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.



## జేపిఎస్‌లను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ విడుదల చేయాలి

**-డిమాండ్లను నేరవేర్చకుంటే నిరవధిక సమ్మె**

**-ఎంపిడిఓకు వినతిని సమర్పించిన పంచాయతీ కార్యదర్శులు**

*మల్హర్‌రావు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



నాలుగు సంవత్సరాల ప్రోబేషనరి కాలాన్ని పూర్తి చేసిన జేపిఎస్‌లను క్రమబద్ధీకరిస్తూ ప్రభుత్వం వెంటనే జీఓ విడుదల చేయాలని రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల కమిటీ పిలుపు మేరకు మండల పంచాయతీ కార్యదర్శి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఎంపిడిఓ నరసింహమూర్తికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యూలరైజ్‌పై ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అసెంబ్లీలో ప్రకటించినట్లు జేపిఎస్, ఓపిఎస్ అనే తేడా లేకుండా కాలపరిమితితో సంబంధం లేకుండా అందరినీ ఒకే విడుతలో క్రమబద్ధీకరిస్తూ వారి ప్రోబేషనరీ కాలాన్ని కూడా సర్వీసుగా పరిగణించాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని వినతి పత్రన్ని ఎంపిడిఓకు అందజేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్ర పంచాయతీ కార్యదర్శుల కమిటీ పిలుపు మేరకు ఈనెల 28నుంచి నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## చీమలపాడు బాధితులకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

**- బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం వల్లనే నలుగురు దుర్మరణం**

**- విలేకరుల సమావేశంలో జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ**

*ఖమ్మం, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*



బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యుత్సాహంతో బాణాసంచా పేల్చి నలుగురు దుర్మరణం చెందడానికి కారకులైన ఎంపీ, ఎమ్మెల్యే, సంబంధిత నాయకులపై తక్షణమే కేసులు నమోదు చేసి బాధిత కుటుంబాలకు, క్షతగాత్రులకు పరిహారం చెల్లించాలని జనసేన పార్టీ ఖమ్మం నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మిరియాల రామకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మరణించిన కుటుంబాల వారికి 50 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా, మూడెకరాల భూమి, ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఏర్పాటు చేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం పేరుతో తమబలం ఎక్కువని నిరూపించుకునేందుకు మద్యం, డబ్బు ప్రలోభాలతో మందిని తరలించి ఎటువంటి అనుమతులు తీసుకోకుండా, జాగ్రతలు పాటించకుండా అతి ఉత్సాహంతో బాణాసంచా పేల్చి ప్రాణ నష్టానికి కారకులయ్యారని ఆరోపించారు. ప్రమాదం జరిగిన రోజునే జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశానుసారం రాష్ట్ర, జిల్లా నాయకత్వం బాధితులను పరామర్శించి న్యాయం జరిగే వరకు పోరాడుతామని పవన్ కళ్యాణ్‌తో వీడియోకాల్‌తో మాట్లాడించి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మంజిల్లా నాయకులు మిరియాల జగన్మోహన్, దేగల రామచంద్రరావు, మేడబోయిన కార్తీక్, యాసంనేని అజయ్ కృష్ణ, కట్టా రామకృష్ణ, తాళ్లూరి డేవిడ్, ఖమ్మం నగర నాయకులు విజయ కుమారి, దేవేందర్, స్రవంత్, శ్రీకాంత్, హరి, రాకేష్, ఉపేందర్, వరప్రసాద్, నాగుల్‌మీరా, సతీష్, నర్సింహారావు, ఆథిక్, బాలకృష్ణ, నవీన్, నాగరాజు, మనోజ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లో పాల్గొన్న మంత్రి పువ్వాడ



*ఖమ్మం కార్పొరేషన్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త:*

పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని నగరంలోని 23వ డివిజన్ ముస్తఫా నగర్ మజీద్ నందు డివిజన్ కార్పొరేటర్ షేక్. మక్బూల్ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరయ్యారు. తొలుత ఉపవాసం ఆచరిస్తున్న ముస్లిం సోదరులకు ఖర్జూరాలు, పండ్లు తినిపించి దీక్షను విరమింప జేశారు. అనంతరం వారితో కలిసి నమాజులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని తానెప్పుడూ కోరుకుంటానని అన్నారు. ఖమ్మం ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఈ పవిత్ర రంజాన్‌మాసంలో అందరూ ఆయురారోగ్యాలతో వుండాలని అల్లాను కోరుకున్నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్తఫా నగర్ మస్జిద్ కమిటీ సదర్ సాహెబ్ అబ్దుల్ రెహ్మాన్, కమిటీ సభ్యులు ఇబ్రహీం, ఇశాక్, ఇస్మాయెల్, సలీం, సత్తార్, మహమ్మద్ అలీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాజుద్దీన్, అష్రీఫ్, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పగడాల నాగరాజు, ఇలియాజ్, సోహెల్, తాజుద్దీన్, నర్సింహారావు, జునైద్, ముజ్జు, అజీజ్, శేఖర్, అజ్జు, జానీ తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి కామ్రేడ్ గౌస్ ద్వితీయ వర్ధంతి సభ

**- హాజరుకానున్న కమ్యూనిస్టు పార్టీ జాతీయ నాయకులు**

**- ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

*రాయపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



బహుజన బంధువు, కమ్యూనిస్టు పార్టీ జాతీయ నేత, ఐక్య ఉద్యమాల రథసారథి అమరజీవి, కామ్రేడ్ మహమ్మద్ గౌస్ ద్వితీయ వర్ధంతి బహిరంగ సభను ఈ నెల 19న కొత్తూరు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలిపారు. శనివారం మండ కేంద్రంలో ఎంసిపిఐ(యు) ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి కామ్రేడ్ అరుణ్‌నాయక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బూర్జువా భూస్వామ్య దోపిడి పాలకవర్గాలకు వ్యతిరేకంగా కష్టజీవుల హక్కుల కోసం సమసమాజ నిర్మాణం కోసం ఏర్పడ్డ కమ్యూనిస్టు పార్టీలు అనేక అటుపోట్లను ఎదుర్కొని అమరజీవి కామ్రేడ్ గౌస్ లాంటి ఎందరో త్యాగదరుల స్పూర్తితో కార్యకర్తలు ప్రజల పక్షాన పోరాడుతూ ముందుకు సాగుతున్నారని అన్నారు. నిర్భందాలను సైతం తట్టుకొని కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం కోసం పని చేస్తున్నారని, ముఖ్యంగా ఎంసిపిఐ(యు) కార్యకర్తలు నీతి నిజాయితీతో బూర్జువా పార్టీలతో అంటకాగకుండా ఓట్లు సీట్లు లక్షంగా కాకుండా సమాజ మార్పే ధ్యేయంగా పనిచేస్తున్నారని అన్నారు. అదుకు ఆదర్శం కామ్రేడ్ గౌస్ లాంటి వారిని అలాంటి త్యాగధనుని స్మారక స్థూపాన్ని ఆయన ద్వితీయ వర్ధంతి సందర్భంగా కొత్తూరు గ్రామంలో ఆవిష్కరణ జరుగుతుందని అలాగే భారీ బహిరంగ సభ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి మద్దికాయల అశోక్, ఓంకార్, ఆర్ఎంపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి మంగత్రామ్‌పాస్ల, పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు కిరణ్‌జిత్‌సింగ్, రాజదాస్, కోటం నాగభూషణం, పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవిలతో పాటు రాష్ట్ర జిల్లా నాయకత్వం పాల్గొంటారని తెలిపారు. అమరజీవి కామ్రేడ్ మహ్మద్‌గౌస్ స్థూప అవిష్కరణ బహిరంగ సభను జయప్రదం చేసేందుకు పార్టీ సభ్యులు శ్రేయేభిలాషులు సానుభూతి పరులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నార ప్రతాప్, డివిజన్ కార్యదర్శి మంద రవి, డివిజన్ నాయకులు తానికొండ రంగారావు, సుల్తాన్, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేయూ మొదటి గేటువద్ద బీజేపీ దిష్టిబొమ్మ దగ్ధం చేసిన బీఆర్ఎస్వీ నాయకులు

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :*



నిరుద్యోగ భరోస సభ పేరుతో రాజకీయాలు చేస్తున్న బీజేపీ దిష్టిబొమ్మను కేయూ బీఆర్ఎస్వీ నాయకులు మొదటి గేటువద్ద దగ్ధంచేశారు. ఈసందర్భంగా కేయూ బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ సంవత్సరానికి రెండుకోట్ల ఉద్యోగాలంటు ప్రజలనుమభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన మోడీఉద్యోగాలు ఇవ్వకుండా ప్రజలనుమోసం చేశారన్నారు. మోసపూరిత బీజేపీకి నిరుద్యోగుల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. కేవలం రాష్ట్రంలో కేంద్ర సహకారం లేకపోయినా జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్చుకోలేక, రాష్ట్రంలో అశాంతి రేపే ప్రయత్నం బీజేపీ చేస్తున్నదన్నారు. పదవ తరగతి పరీక్షల మాల్‌ప్రాక్టీస్ కేసులో అడ్డంగా బుక్కైన బండిసంజయ్ కి నిరుద్యోగుల గురించి ఏం తెలుస్తుందని ఫైర్ అయ్యారు. బండి సంజయ్ సభను అడ్డుకుంటామన్నారు. బీఆర్ఎస్వీ విద్యార్థులను పోలీసులు అరెస్టుచేసి ధర్మసాగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో కేయూ బీఆర్ఎస్వీ ఇన్‌చార్జి జట్టిరాజేందర్, ప్రెసిడెంట్ బైరపాక ప్రశాంత్, డాక్టర్ పాలమాకుల కొమురయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర, సూర్యకిరణ్, సుమన్,వీరు, నాగరాజు, తిరుపతి, టోనీ వినోద్, కళ్యాణ్,మధుకర్ పాల్గొన్నారు.

## గోపనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం

**మాధవ హాస్పిటల్ శంభునిపేట వరంగల్**

**డాక్టర్.రాజగోపాల్ ఆకారపు**

*పర్వతగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*

గోపనపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం క్యాంపు శనివారం నిర్వహించారు.గోపనపల్లి గ్రామ ప్రజలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలు అందరూ కలిసి సద్వినియోగం చేసుకోవాలని కోరుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పంజా మహేష్, ఎంపీటీసీ సూర రమేష్, ఉప సర్పంచ్ సురా అశోక్, ఆలయ కమిటీ చైర్మన్ బెల్లం బాలరాజు, పంచాయతీ సెక్రెటరీ సదానందం, వార్డు మెంబర్స్, ఆశా వర్కర్స్, సూర మంజుల, జన్ను నవ్య, కారోబార్ , కారింగుల రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలి

*పర్వతగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి సమ్మె నోటీసులను శనివారం పంచాయతీ కార్యదర్శులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీరియడ్ పూర్తి చేసుకున్నందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేయాలని జిల్లా పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. మూడేళ్ల ప్రొబేషన్ పీరియడ్‌తో విధుల్లో చేరిన తమకు ప్రభుత్వం జీవో నెంబర్ 26తో మరో ఏడాది పెంచుతూ ఉత్తర్వులు జారి చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 12 నాటికి నాలుగేళ్ల పూర్తి చేసుకున్నాతమని ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని ఈ నెల 28వ తేది వరకు ప్రభుత్వం ఎటువంటి స్పందన లేకుంటే నిరవదిక సమ్మెకు వెళుతున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సభ్యులు పాల్గొన్నారు.




## బడిఈడు పిల్లల్ని బడిలో చేర్పించాలి

**- కొత్తూరు సర్పంచ్ కందికట్ల స్వామి**

*రాయపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



బడి ఈడు పిల్లల్ని బడిలో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు నంది పలకాలని కొత్తూరు గ్రామ సర్పంచ్ కందికట్ల స్వామి అన్నారు. శనివారం బడిబాట కరపత్రాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1వ తరగతి నుంచి ఐదవ తరగతి లోపు పిల్లలను కొత్తూరు ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మనబడి కార్యక్రమం కింద తరగతి గదులు, టాయిలెట్స్, ఫర్నిచర్ వంటి మౌళిక వసతులు కల్పించిందని కావున తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో నోముల రంగయ్య, హెచ్‌ఎం శేషమ్మ, వార్డు సభ్యులు పాలెపు శ్రీనివాస్, జిల్లా రైతుబంధు డైరెక్టర సుదర్శన్‌రెడ్డి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సింగచారి, సంతోష్, రమేష్, మోహన్‌రావు, శ్రీనివాస్, వెంకటేశ్వరావు, సీఆర్‌పి, సీనపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలల పరిరక్షణ కమిటీ ఎన్నిక

*రాయపర్తి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



మండలంలోని ఆర్‌అండ్ ఆర్ కాలనీలో గ్రామ సర్పంచ్ కుమారస్వామి ఆధ్వర్యంలో లోడి సాంఘీక సేవా సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వీరబాబు సమక్షంలో బాలల పరిరక్షణ కమిటీని శనివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 18వ సంవత్సరాల లోపు పిల్లలకు రక్షణ సంరక్షణ కొరకు గ్రామ బాలల పరిరక్షణ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కమిటీ ప్రతి నెల ఒకసారి సమావేశమై గ్రామంలోని పిల్లల అవసరాలు, పిల్లల విద్యాభివృద్ధిల కొరకు పాటుపడటానికి గ్రామస్థుల సహకారము స్కూల్ టీచర్స్ సహకారము పిల్ల ఆట పాటలు కొరకు ఏర్పాటు చేయబడినటువంటి వాతావరణాన్ని కల్పించుట కొరకై అందరు కృషి చేయనున్నట్లు ఏకగ్రీవంగా తీర్మాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మమత, అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లం, పట్టిక వ్యాపారిపై పీడీ యాక్టు నమోదు

*పర్వతగిరి, ఏప్రిల్ 15, ప్రభాతవార్త*



వర్దన్నపేట ఎక్సైయిజ్ స్టేషన్ పరిధిలోని రాయపర్తి మండలం గోప్యాతండాకు చెందిన భూక్య వీరన్న అను వ్యక్తి అక్రమంగా నల్లబెల్లం పట్టిక వ్యాపారం చేస్తూ, గుడుంబా తయారీ దారులకు సరఫరా చేసి, ప్రజల ప్రాణాలతో చలగాటమాడుతున్నాందున అతనిపై వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాల మేరకు పీడీ యాక్టు నమోదు చేసి చర్లజైలుకు తరళించినట్లు వర్దన్నపేట ఎక్సైజ్ సీఐ పవన్ తెలిపారు.

# 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వల్ల దళితుల బతుకులు మారుతాయా?

## - మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

దళితుడు అయిన అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్నే మార్చాలని గతంలో అన్న కేసిఆర్ ఇప్పుడు 150 కోట్లు ఖర్చు పెట్టి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి అది కూడా అంబేద్కర్ జయంతి రోజు ఆవిష్కరించడం అనేది బహుజనుల ఓటు బ్యాంకు రాజకీయం అని మాజీ ఎమ్మెల్యే, ఎఐసిసి సభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుందో ప్రజలకు వివరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఏకకాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫి చేస్తామని, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు రూ. 15వేలు అందిస్తుమని, భూమిలేని ఉపాధి హామి రైతు కూలీలకు ఏడాదికి రూ. 12వేలు అన్ని పంటలకు మెరుగైన మద్దతు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, వివిధ కారణాలతో పంట నష్టపోతే తక్షణమే నష్టపరిహారం అందేలా పటిష్టమైన పంటల భీమా పథకం, రైతు కూలీలు, భూమి లేని, రైతులకు సైతం రైదు బీమా పథకం వర్తింపు చేస్తామని పోడు భూముల రైతులకు, అసైన్డ్ భూములు లబ్ధిదారులకు క్రయ, విక్రయాలతో సహా అన్ని యాజమాన్య హక్కులు, ధరణి పోర్టల్ రద్దు దాని స్థానంలో అందరి భూములకు రక్షణ కల్పించేలా సరికొత్త రెవిన్యూ వ్యవస్థ, నకిలీ విత్తనాలు, పురుగు మందులపై ఉకుకపాదం కారణమైన వ్యక్తులపై పీడీ యాక్టు కేసులతో కఠిన చర్యలు తీసుకుంటామని వారి ఆస్తుల జప్తు చేసి రైతులకు పరిహారం అందిస్తామని ప్రతి ఎకరాకు సాగునీరు అందేలా నిర్ధిష్ట సమయంలో అసంపూర్ణ ప్రాజెక్టుల పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, దొంతిరెడ్డి రంజింత్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపెల్లి రవీందర్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్‌నాయక్, వర్కింగ్ ప్రసిడెంట్ కత్తికిరణ్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మహేశ్వరం సర్పంచ్ మాడ్గుల కవిత నిరంజన్‌రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.




# పంచాయతీ కార్యదర్శుల సమ్మె నోటీసులు



చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గ్రామ పంఆయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మెకు సమయత్తం అవుతున్నారు. ఈ నెల 13 నాటికి నాలుగు సంవత్సరాలతో ప్రొఫేషన్ కాలం పూర్తయింది. పూర్తి కాగానే అందరిని రెగ్యూలరేషన్ చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఇటీవలే ప్రశ్నించిన విషయం తెలిసిందే. కాగా ఇప్పటి వరకు ఇందుకు సంబందించిన ఎలాంటి ఉత్తర్వులు జారి కాకుండా పోయాయి. దీంతో తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ పిలుపు మేరకు ఈ నెల 28 చివరి గడువుగా నిర్ణయించారు. అయినప్పటికి ప్రభుత్వం నుండి ఉత్తర్వులు రాని పక్షంలో ఈ నెల 28 నుండి నిరవదిక సమ్మెకు సిద్దమవుతున్నామన్నారు. ఈ మేరకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో భారతికి సమ్మె నోటీసు పత్రాలు అందించారు. ఈ సందర్భంగా పలువురు పంచాయతీ కార్యదర్శులు మాట్లాడారు. ఉద్యోగంలో చేరిన నాటి నుండి చాలి చాలని వేతనాలతో సమర్ధవంతంగా విధులు నిర్వర్తించామన్నారు. ప్రభుత్వ ఆదేశాలను ఏ రోజు బేఖాతరు చేయలేదన్నారు. అయినప్పటికి ప్రభుత్వం తమ పట్ల వివక్షత చూపడం సరికాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగాల రెగ్యూరైజేషన్‌కు మార్గదర్శకాలు జారీ చేయాలన్నారు. ఆ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రాజ్‌కుమార్, శ్యామ్‌ప్రసాద్, రాజు, నిట్టు, వీరన్న, సాంబరాజు, రంజిత్, అవినాష్, మాలతి, స్వరాజ్యం, ప్రమీళ, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలి



నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

వ్యవసాయానికి ఉపాధిహామి పథకం అనుసంధానం చేసి వ్యవసాయ రంగాన్ని మరింత భలోపేతం చేయాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం రాజుపేట గ్రామంలో ఓడిసి చైర్మన్ రామస్వామి మరియు రాజుపేట సర్పంచ్ బానోత్ దస్రు, ఎంపీటీసీ బాదావత్ వీరన్న ఆధ్వర్యంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయానికి ఉపాధి హామీ పథకాన్ని అనుసంధానం చేయాలని ప్రవేశపెట్టిన అసెంబ్లీ తీర్మానం అమలుచేయాలన్నారు. వ్యవసాయ కూలికి రోజు 257 ఇవ్వాలని కనీసం కూలీలకు రూ.100 మించడం లేదు.కనీస వేతన చట్టం ప్రకారం 8 గంటలు పని చేసిన కూలీకి 480 ఇవ్వాలని ఉపాధి హామీ కూలీలకు కూలీ అందడం లేదు.అదేవిధంగా వ్యవసాయానికి ఉపాధి హామీ పథకం అనుసంధానం చేయాలని శనివారం రాజుపేట గ్రామంలో కేంద్ర జాతీయ గ్రామీణ అభివృద్ధి శాఖమంత్రికి రైతులు కూలీలు లెటర్ రాసి పోస్ట్ బాక్స్‌లో వేశారు.

# లక్నెపల్లి మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక



నర్సంపనేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

లక్నెపల్లిలో మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. ఒకే కులం ఒకే సంఘం అనే నినాదంతో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండదేవయ్య పటేల్, జిల్లా అధ్యక్షుడు దామరశెట్టి ప్రసాద్ పటేల్ ఆదేశానుసారం శనివారం నర్సంపేట మండల కో ఆర్డినేటర్ కడారి కుమారస్వామి పటేల్ లక్నపల్లి మున్నూరు కాపు సంఘం గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షునిగా పరాచికపు శ్యాంసుందర్ పటేల్, ఉపాధ్యక్షునిగా పరాచికపు సంతోష్ పటేల్, పరాచికపు సదానందం పటేల్, ప్రధాన కార్యదర్శిగా ఎల్.సాయి కిరణ్ పటేల్, జనరల్ సెక్రెటరీ పరాచికపు రామకృష్ణ పటేల్, పరాచికపు సురేష్ పటేల్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ పరాచికపు సంతోష్ పటేల్, పరాచకపు వేణు పటేల్, సెక్రెటరీగా లక్కాకుల రాజేందర్ పటేల్, కోశాధికారిగా పరాచికపు కృష్ణ పటేల్, కార్యవర్గ సభ్యులు ఆత్మకూరు నరసయ్య పటేల్, ఎన్నికలకు గ్రామాల్లో ఉన్న మున్నూరు కాపు పెద్దలందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని వరంగల్ జిల్లా నర్సంపేట మండల కో ఆర్డినేటర్ కడారి కుమారస్వామి తెలిపారు.

# రెడ్డి ఐకాసా నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా గోపు జైపాల్ రెడ్డి



నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

స్థానిక నర్సంపేట పట్టణం యందు రెడ్డి కార్యాలయం వేదికలో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు కంది గోపాల్ రెడ్డి సన్మానం సభ ఏర్పటులో నూతనంగా రెడ్డి ఐకాసా అధ్యక్షుడిగా గ్రూపు జైపాల్ రెడ్డి ఎన్నికైనందుకు ఆనందం వ్యక్తపరుస్తూ ఘనంగా సన్మానం చేశారు.ఇట్టి కార్యక్రమంలో గోపు జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రెడ్డి జేఏసీ రాష్ట్ర నూతన కమిటీలో నన్ను ఎన్నుకున్నందుకు కృతజ్ఞత భావన తెలుపుతూ రాష్ట్రంలో మన కుల బంధువుల సమస్యలు విద్యారంగంగాని వాణిజ్య వ్యాపారం గాని నిరుద్యోగ యువతకు మరియు ప్రతి రెడ్డి కుల బాంధవులకి ఏలాంటి సమస్య ఉన్న రెడ్డి ఐక్య కార్యచరణ సమితి(ఐకాసా) నుండి కార్యక్రమాలు చేపట్టాలని తీర్మానించడం జరిగిందన్నారు.తీర్మానం అంగీకరిస్తూ ప్రతి కుల బంధువులు సహకరించాలని కోరారు.ఇట్టి కార్యక్రమంలో ఎర్ర యాకుబ్ రెడ్డి, కంది గోపాల్ రెడ్డి, తోగరు మల్లారెడ్డి, కటుకూరి జయపాల్ రెడ్డి, బొమ్మనపల్లి కేశవరెడ్డి, బత్తుల శ్రీనివాస్ రెడ్డి, బూర మోహన్ రెడ్డి, మోతే సంపత్ రెడ్డి, పల్లె శ్రీనివాస్ రెడ్డి, మోతే తిరుపతి రెడ్డి, కందుకూరి వెంకట్ రెడ్డి, మోతే సత్యనారాయణ రెడ్డి, బొద్దుల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రాణా ఆధ్వర్యంలో ఉద్యోగ మార్చ్‌కు కదిలిన యువత



నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిజెపి నాయకులు శనివారం హన్మకొండలో జరిగిన నిరుద్యోగ మార్చ్‌కు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. నర్సంపేట నుండి భారీ కాన్వాయిలో రాణా అధిక సంఖ్యలో యువకులను తరళించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేపట్టిన ఉద్యోగ మార్చ్‌ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో అధ్యక్షుడు ఇచ్చిన పిలుపులో భాగంగానే యువకులను అధిక సంఖ్యలో తరళించినట్లు తెలిపారు.

# 24 గంటల్లో దొంగను పట్టుకున్న పోలీసులు

చెన్నారావుపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

చోరి జరిగిన 24గంటల్లోనే పోలీసులు నిందితున్ని పట్టుకొని మరోసారి తమ సత్తాను చాటుకున్నారు. స్థానిక పాతముగ్దుంపురం గ్రామంలో ననుమాస రాజ్‌కుమార్‌కు చెందిన కిరాణం షాపులో కొంత మంది గుర్తు తెలియని వ్యక్తులు గురువారం రాత్రి దొంగతనానికి పాల్పడిన విషయం తెలిసిందే. ఈ ఘటనను నెక్కొండ సిఐ తిరుమల్, చెన్నారావుపేట ఎస్ఐ మహేందర్‌లు చాలెంజ్‌గా తీసుకున్నారు. దొంగతనం జరిగిన పరిసర ప్రాంతాలను నిశితంగా పరిశీలించి నమోదైన సీసీ పొటేజిలను పరిశీలించారు. చాకచక్యంతో నిందితున్ని పట్టుకున్నట్లు ఎస్ఐ మమేందర్ తెలిపారు. పర్వతగిరి మండలం దౌలత్‌నగర్‌కు చెందిన బానోతు దస్రు జల్సాలకు అలవాటు పడి చిల్లర దొంగతనాలు చేసే వాడన్నారు. ఇదే క్రమంలో మూతవేసిన షాపుల వద్ద రెక్కి నిర్వహించి పక్కా పథకం ప్రకారం చోరికి పాల్పడుతున్నారన్నారు. ఇప్పటికే ఇద్దరిపై సుమారు 20 కేసులు ఉన్నాయన్నారు. పక్కా పథకంతో నిందితున్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరళించారన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌కు తరలిన బిజెపి నాయకులు

నర్సంపేట, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

బిజెపి తలపెట్టిన నిరుద్యోగ మార్చ్‌కు కార్యక్రమానికి శనివారం నర్సంపేట నుంచి జెండా ఊపి ప్రారంభించిన పట్టణ అధ్యక్షులు బాల్నే జగన్, మాజీ సర్పంచ్ చిలువేరు రజిని భారతి,జూలూరి మనీష్ గౌడ్, యువకులు, నాయకులు తదితరులు వెళ్లారు.

# జిల్లా క్రీడలు .. కీర్తి ప్రతిష్టలు

-క్రీడాకారులకు ప్రముఖుల ఆర్థిక సహాయం
-కాంగ్రెస్ మండల కమిటీ ప్రోత్సాహం
-మూడు రోజుల పాటు ముమ్మరంగా సాగిన ఆటలు
-భద్రాద్రి కొత్తగూడెం ములుగు జిల్లాల నుండి 125 టీములు
-పండుగ వలే సాగిన భూపతిపురంలో క్రీడలు
-జడ్పీవైస్‌చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి వెల్లడి



**తాడ్వాయి, ప్రభాతవార్త :** మారుమూల ప్రాంతమైన భూపతిపురం ఆదివాసీ గ్రామంలో జిల్లా క్రీడలు నిర్వహించడం కీర్తి ప్రతిష్టలు తెచ్చాయి. భద్రాద్రికొత్త గూడెం నుండి ములుగు జిల్లాల నుండి 125 టీంలు పాల్గొన్నాయి. క్రీడాకారులకు ప్రముఖులు ఆర్థిక సహాయం చేశారు. కాంగ్రెస్ మండల కమిటీ నాయకులు ఎంతో ప్రోత్సాహన్ని ఇచ్చారు. మూడు రోజుల పాటు ఆటలు ముమ్మరంగా సాగాయి ములుగు జిల్లాలోని 9 మండలాల నుండి 75 టీములు వచ్చాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా నుండి 50 టీములు వచ్చాయి. క్రీడాకారులతో భూపతిపురం గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. క్రీడాకారులకు ఈ క్రీడలు ఎంతో ఉత్సాహాన్ని నింపాయని ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. జడ్పీవైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి, మేడారం ట్రస్ట్‌బోర్డు మాజీ చైర్మన్ రేగా నర్సయ్య ముఖ్యఅతిథులుగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాళ్ళు మాట్లాడుతూ .. మారుమూల ప్రాంతమైన భూపతిపురం గ్రామంలో క్రీడలు నిర్వహించడం ఎంతో అభినందనీయంగా ఉందన్నారు. ఆదివాసీ గ్రామంలో సామాజిక, ఆర్థిక రాజకీయ పరంగా వెనుక బడిన ఈ గ్రామంలో క్రీడలు నిర్వహిస్తుండగా తాడ్వాయి పోలీసుల ఆధ్వర్యంలో జిల్లా ఎస్పీ గౌస్ ఆలం ఎంతో ప్రోత్సాహన్ని ఇచ్చి క్రీడాకారులను అభినందిస్తూ క్రీడాకారులకు కిట్‌లను అందజేే యడం సంతోషంగా ఉందన్నారు. తాడ్వాయి ఎస్సై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరగడం హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.డీ. ముజాఫర్‌హుస్సేన్, మైపతి సంతోష్ కుమార్, మైపతి అరుణ కుమార్, గోపాల్‌రావు, గ్రామస్తులు బడే రాంబాబు, తల్లడి లక్ష్మయ్య, చుట్టు పక్కల గ్రామాల పెద్దలు ముట్టని లక్ష్మయ్య, తాళ్ళగుత్తి రవీందర్‌గౌడ్, దామరవాయి, కొంబాపురం, నర్సాపురం, కాటాపురం, గంగారం, బీరెల్లి, తాడ్వాయి, కామారం, గ్రామాల సర్పంచ్‌లు, పలు గ్రామాల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

# సడాలమ్మకు భక్తుల 101 మొక్కులు

-అంగరంగవైభవంగా సడాలమ్మ పండుగ నిర్వహణ -డోలు వాయిద్యాలతో గద్దెల నుండి గుట్టకు పయనం.. -నీళ్ళారపోసి మంగళహారుతులు పట్టిన మహిళలు -భక్తులకు వరాలిచ్చి గుట్టకు చేరిన సడాలమ్మ



**తాడ్వాయి, ప్రభాతవార్త :** భక్తులు కోరిన కోరికలకు వరాలిచ్చే సడాలమ్మ దేవత పండుగ మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పూర్వ కాలం నుండి భూపతిపురం గ్రామంలో సడాలమ్మ జాతరను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఛత్తీస్‌ఘడ్, బీజాపూర్ జిల్లాలోని జన్మస్థానమైన ఆ ఏరియా నుండి భూపతిపురం గుట్టకు కొలువై చేరింది. ఆదివాసీలకు ఆరాధ్య దేవతగా విరాజిల్లుతున్నది. ఎట్టి వంశస్తులు దేవతకు జాతర నిర్వహిస్తూ వస్తున్నారు. గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ బడే రాంబాబు, గ్రామ పెద్ద తల్లడి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పండుగను నిర్వహించడం మొదలు పెట్టారు. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం భూపతిపురం గ్రామంలో సడాలమ్మ జాతరను ఆదివారం ప్రారంభించి శనివారం వరకు ఎంతో వైభవంగా పండుగను చేశారు. రెండు రోజుల పాటు గద్దెల నుండి పయనమై ఊరూర తిరిగి భక్తులకు వరాలిచ్చింది. శనివారం రోజు భక్తుల మొక్కులను తీసుకుని వరాలిచ్చి గద్దెల నుండి ఊరు సమీపంలోని గుట్టకు చేరింది. డోలు వాయిద్యాలతో గుట్టకు పయనమైన సడాలమ్మకు నీళ్ళారబోసి మొక్కుతూ మహిళా భక్తులు మంగళహారతులు పట్టారు. భక్తులు కోరిక కోరికలకు వరాలిచ్చిన తల్లికి మొక్కుతూ ఏడాది కాలం పాటు ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు మహిళలు, గ్రామ పెద్ద అయిన మాజీ సర్పంచ్ ఎట్టి వెంకటనర్సయ్య, చిన్న కూతురు ఎత్తి పుల్లమ్మ భిక్షపతి దంపతులు హాజరవ్వడం అభినందనీయంగా ఉంది.

# సమ్మె నోటీసు అందజేసిన కార్యదర్శులు



**వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త:** ఈనెల 11న ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను వెంటనే రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని లేని పక్షంలో ఈ నెల 28 నుండి సమ్మెకి వెళ్తామని వారు తెలిపారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ శ్రీనివాస్‌కి సమ్మె నోటీసు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అందరూ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

- వెంకటాపురంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణ

**నెక్కొండ, ఏప్రిల్ 15, ప్రభాతవార్త** బడుగు బలహీణ వర్గాల ఆశాజ్యోతి డా.బాబాసాహెబ్ అంబేద్కర్ అని వెంకటాపురం గ్రామ సర్పంచ్ గాదుదుల కుమార్ అన్నారు. శనివారం 132వ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి అపర్ల రవీందర్‌రావు, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు మహంకాళి యాదగిరి, కుల, రాజకీయ ప్రజా సంఘాల నేతలు గ్రామపంచాయతీ అధికారులు, ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు. అనంతరం ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ స్ఫూర్తిని కొనియాడారు. ఇంతటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన అంబేద్కర్ యువజన సంఘం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంస జల్లు కురిపించారు.



ములుగు వార్త

# నిరాశ్రయులకు సబ్ రిజిస్టర్ తస్లీమా చేయూత



**ములుగు రూరల్ ప్రభాతవార్త:** అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి నిరాశ్రయులైన కుటుంబానికి ములుగు, భూపాలపల్లి జిల్లాల సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ ఆసరాగా నిలిచారు. ములుగు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన జహేద బేగం ఇల్లు ఇటీవలే ప్రమాదవశాత్తు పూర్తిగా కాలిపోయింది. దీంతో వారు నిరాశ్రయులయ్యారు. శనివారం సబ్ రిజిస్ట్రార్ తస్లీమా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యంతో ఉండాలని చెప్పారు. సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, కొంత నగదు అందించి సహృదయాన్ని చాటుకున్నారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని మండల గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. శనివారం మండల పంచాయతీ కార్యదర్శులు సంఘం సభ్యులు ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్యకు, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్యకు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శుల సంఘం జిల్లా అధ్యక్షులు బి.సారయ్య మాట్లాడుతూ.. నాలుగేళ్ల ప్రొఫెషన్ పీరియడ్ పూర్తి చేసుకున్నందున జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మూడేళ్ల ప్రొబేషన్ పీరియడ్‌తో విధుల్లో చేరిన తమకు ప్రభుత్వం జీవో నెంబర్ 26తో మరో ఏడాది పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయగా ఈ ఏడాది ఏప్రిల్ 12 నాటికి నాలుగేళ్లు పూర్తి చేసుకున్నామని, ప్రభుత్వం తమ డిమాండ్లను పరిష్కరించాలని, ఈనెల 28వ తేదీ వరకు ప్రభుత్వం తరపున ఎటువంటి స్పందన లేకుంటే నిరవధిక సమ్మెకు వెళ్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# ముస్లీం సోదరులకు ప్రభుత్వం బహుమతులు



**మంగపేట ఏప్రిల్15, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ సంవత్సరం పేద ముస్లీం కుటుంబాలకు బహుమతులు అందజేయడం ఆనవాయితీగా వస్తుంది. అదే క్రమంలో మంగపేట మండల కేంద్రంలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం అందించిన 180మందికి శనివారం మస్లీంలకు బహుమతులను పేద ముస్లీం మైనార్టీ కుటుంబాలకు తహశీల్దార్ ఎంపెల్లి శ్రీనివాస్ పంపిణీ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో గిర్నివరి కుమార స్వామి, మజీద్ కమిటీ సభ్యులు సయ్యద్ హుస్సెన్, మహబూబ్‌ఖాన్, ఇంతేహాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ మార్చ్‌తో యువత గళం విప్పాలి

## పోరాటలతోనే భవిష్యత్తు నిర్మాణాలు జరుగుతాయి

## రాష్ట్రంలోని ఇరుద్యోగులకు బీజేపీ బీజేపీ అండగా ఉంటుంది

## వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు




**వరంగల్, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
యువత మౌనం రాష్ట్రానికి దేశానికి వెనకబాటు తనమని యువత గళం విప్పితేనే బంగారు భవిష్యత్తు నిర్మాణం జరుగుతుందని వరంగల్ తూర్పు బీజేపీ కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆదేశాల మేరకు శనివారం గ్రేటర్ వరంగల్ లో నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ కు కుసుమ సతీష్ ఆధ్వర్యంలో కమల దళం యువతీ యువకులు అధిక సంఖ్యలో బయలు దేరారు. ఈ సందర్భంగా అయన మాటాడుతూ నిరుద్యోగులు తమ భవిష్యత్తు కోసం పోరాడితే పొయేదేమీ లేదని రాష్ట్ర ప్రభుత్వం దిని రావడం తప్ప ఇంకేం ఉండదని అన్నారు. ఇదే సరైన సమయమని ముపతీ ముపకులు సమరం పూరించడానికి ముందుకు రావాలని కలివిడిగా కాకుండా కలసి కట్టుగా కలబడాలని అన్నారు. గడప నుండి గుంపుగా కదిలి గులాబీ గుండెల్లో గుబులు పుట్టించేలా గళంవిప్పి గర్జించాలని అన్నారు. రాష్ట్రంలో భంగపడ్డ నిరుధ్యోగుల భవిష్యత్తును మార్చేందుకు నిరుధ్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి లో జరిగిన అవినీతిపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, ఐటి శాఖ మంత్రి కెటిఆర్‌ను భర్తరఫ్ చుయాలని, నష్టపోయిన నిరుధ్యోగులకు లక్షరూపాయల తక్షణ పరిహారం చెల్లించాలని అన్నారు. టిఎస్‌పిఎస్‌సి నిగ్గుతేల్చేందుకే ఈ నిరుధ్యోగ మార్చ్ నిర్వహిస్తున్నామని పార్టీలకు సంఘాలకు అతీతంగా నిరుధ్యోగులు యువకులు మేధావులు కవులు కళాకారులు ప్రజాసంఘాలు నగర ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ అంబేడ్కర్ సంఘం కరపత్రం విడుదల



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
మండల కేంద్రంలో స్థానిక ప్రెస్ క్లబ్లో తెలంగాణ అంబేడ్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్. జన్ను నర్సయ్య. జిల్లా ఇంఛార్జి మేకల చేరాలు అధ్వర్యంలో కరపత్రం విడుదల చేసినారు ఈ సంధర్భంగా వారు మాట్టాడుతూ నేడు బాలసముద్రం ఏకశిలా పార్కులో జరగబోయే తెలంగాణ అంబేత్కర్ సంఘం హనుమకొండ జిల్లా విస్తృతస్థాయి సమావేశముకు అంబేద్కర్ వాదులు అంబేడ్కర్ విగ్రహ ఉత్సహ కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జల్లు అద్యక్షులు అంబాల ఆనంద్, లింక్ అధ్యక్షులు అంబాల ఆర్య రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు సుమన్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వాములకు అన్నదానం



**వేలేరు, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
ఆంజనేయ స్వాములకు అన్నదానం చేయడం అదృష్టంగా భావిస్తున్నని రఘునాయకుల ప్రమోద్ రెడ్డి అన్నారు. శనివారం వేలేరు మండలంలోని పిచర గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఆయన ఆంజనేయ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ముందుగా ఆంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయ స్వాములకు అన్నదానం చేయడం చాలా సంతోషంగా ఉందని, ఆంజనేయ స్వామిదయ ఎల్లప్పుడూ గ్రామస్థుల పై ఉండాలని వేడుకున్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన ఇన్స్‌పెక్టర్ పి.దయాకర్




**హసన్‌పర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
ఎండాకాలంటో ఎండలో తిరిగే వారికి చలివేంద్రాల ద్వారా చల్లటి నీటిని అండించడం చక్కని కార్యక్రమం అని కెయుసి ఇన్స్‌పెక్టర్ పి.దయాకర్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 55వ డివిజన్ భీమారం బస్‌స్టాప్ వద్ద జక్కుల రాజాకిషన్ జ్ఞాపకార్థం జక్కుల సమ్మయ్య, జక్కుల విజయ్ కుమార్‌లలు ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభోత్సవానికి ఇన్స్‌పెక్టర్ పి.దయాకర్ ముఖ్య అతిధిగా పాల్గొరి ప్రారంభించారు. ఈ సంధర్భంగాఇ ఆయన మాట్లాడుతూ ఇలాంటి సమాజహితమైన కార్యక్రమాలు మరెన్నో నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమాలు స్థానిక కార్పోరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, డివిజన్ అధ్యక్షులు అటికల రవిందర్, ఎర్రగట్టు గుట్ట చైర్మన్ చింతల లక్ష్మన్, భీమారం గ్రామశాఖ అధ్యక్షుడు రాయకంటి సరేశ్, కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు సంగాల ప్రేమ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఆకుల కుమార్, కొడారి రాజు, చింతల రవి, గజాల గోవర్ధన్, నాతి రమేశ్, జక్కుల కొంరయ్య, మెరుగు రాజు, సంగాల శరత్, తోట కముశ్, జక్కుల శాంతన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్యశిభిరం



**ఖిలా వరంగల్, ఏప్రిల్15, ప్రభాతవార్త**
కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో అభయ హాస్పిటల్స్ వారు ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిభిరాన్ని 42వ డివిజన్ కార్పోరేటర్ గుండు చందన శనివారం ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. డివిజన్‌లో ప్రతి ఒక్కరు ఆరోగ్యం విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. అభయ ఆసుపత్రి వారు షుగర్, బిపి తదితర పరీక్షలను చేసి పదిరోజులకు సరిపడే మందులను ఉచితంగా పంపిణీ చేశారని, అంతేగాక దీర్ఘకాలిక వ్యాదులతో బాధపడేవారు అభయ ఆసుపత్రికి వెళితే తక్కువ ఖర్చుతో వైద్యం చేస్తారని అన్నారు. అభయ ఆసుపత్రి ఎండి డాక్టర్ వైద్యం గౌతమ్ మాట్లాడుతూ.. పేద,మద్యతరగతి ప్రజలకు తమ సేవలు అందించాలన్న ఉద్దేశ్యంతో రంగశాయిపేటలో ఉచిత వైద్యశిభిరాన్ని ఏర్పాటు చేశామని అన్నారు. అంతేకాకుండా రంగశాయిపేట నుండి తమ ఆసుపత్రికి వచ్చిన వారికి రాయితీతో కూడిన వైద్యసౌకర్యం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైష్ణవి, కాకతీయ సేవాసమితి అధ్యక్షుడు మండల నరసింహ, డిఈ వైద్యం రాజగోపాల్, దామెరకొండ కరుణాకర్, ముత్తినేని రాంమూర్తి, మోహనాచారి, పరమేశ్వర్, కత్తెరపల్లి వేణు, రాజు, మాడిశెట్టి కవిత, బక్కి రమాదేవి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వృక్షశాస్త్ర విభాగంలో సరితకు డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



కేయూ వృక్షశాస్త్ర విభాగ పరిశోధకురాలు సరిత కొమ్మిడి కి విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ సరిత కొమ్మిడి "స్టాండర్డైజేషన్ ఇన్ విట్రో టెక్నిక్స్ అండ్ జెనిటిఫ్ ఫెడిలిటి ఆఫ్ కెద్రోస్టిస్ ఫోటిడిస్సిమా కాంన్ అన్ ఇంపార్టెంట్ మెడిసినల్ క్లింబర్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య మహ్మద్ ముస్తఫా పర్యవేక్షణలో పూర్తిచేశారు. మహేశ్వరం గ్రామం నర్సంపేట మండలం వరంగల్‌జిల్లాకు చెందిన సరిత కొమ్మిడి ప్రస్తుతం వడ్డేపల్లి ప్రభుత్వ మహిళా డిగ్రీ కాలేజీలో బోటని విబాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు,విద్యార్థులు సరిత కొమ్మిడినిఅభినందించారు.

# మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరమార్శించిన ఇనుగాల పెద్దిరెడ్డి



**భీమదేవరపల్లి, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**
మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్ మాజీ సర్పంచ్ సీనియర్ నాయకుడు మంగ రామచంద్రం ను మాజీమంత్రి పెద్దిరెడ్డి పరామర్శించారు. ఇటీవల మాజీ సర్పంచ్ తల్లి హఠత్ మరణం చెందగా మాజీ పర్యాటకశాఖ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి మృతికి గల కారణాలు తెలుసుకొని మృతురాలు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటులబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కొప్పూరు గ్రామ సర్పంచ్ గద్ద రాజమణి సమ్మయ్య మల్లారం ఎంపిలిసి శ్రీనివాస్ సీనియర్ నాయకులు వంగ మల్లన్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు భువనగిరి రాంబాబు ల్యాబ్ వెంకన్న హంకృష్ణ ఎదు లాపురం శంకర్ తదిదరులు పాల్గొన్నారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ళపై కేసు నమోదు

**నడికూడ,ప్రభాతవార్త:**



నడికూడ మండలం పులిగిల్ల గ్రామ పరిదిలో పేకాట అడు తున్న ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు పరకాల సీఐ పుల్యాల కిషన్ తెలిపారు. వారి వివరాల ప్రకారం పేకాట అడుతున్నట్లు పక్కా సమాచారంతో పరకాల ఎస్సై ప్రశాంత్ మరియు పోలీసు సిబ్బంది పులిగిల్ల అగ్రి ఫారమ్‌లో కొందరు పేకాట అడుతున్నట్టు గమనించి వారిని వెంబడించి వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న 74,500 రూపాయలను స్వాదీనపరుచుకున్నారు.పేకాట ఆడుతున్న పిట్టల క్రిష్ణ,కుసుంబ ప్రభాకర్,బరిగెల కుమార్,సురబు మోహన్‌రావులను అదుపులోకి తీసుకోగా బరిగెల వెంకటేష్ పరారీలు ఉన్నాడు.వీరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఎవరైనా అసాంఘీక కార్యక్రమాలకు పాల్పడినట్లయితే చట్టపరమైన చర్యలు తప్పవని పరకాల సీఐ పుల్యాల కిషన్ పేర్కొన్నారు.

## మిషన్ భగీరథ మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టండి

### నీటి సరఫరా అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే నరేందర్

**వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 15:**

నగరంలోని అండర్ రైల్వే గేట్ ప్రాంతంలోని పలు డివిజన్లో మిషన్ భగీరథ పైపులైను లీకేజీల వల్ల త్రాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని వచ్చిన ఫిర్యాదులపై తూర్పు ఎమ్మెలే నన్నపనేని నరేందర్ స్పందించారు. శాంతినగర్ ప్రజలు బత్తల సత్యం ఆధ్వర్యంలో పలువురు డివిజన్ వాసులు తూర్పు ఎమ్మెల్యే శివనగర్ లోని క్యాంపు కార్యాలయంలో కలిసి నగరపాలక సంస్థ నుంచి నీరు సక్రమంగా రావడం లేదని తాగునీరు గత 4 నెలల నుండి రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదురు కుంటున్నారని వినతి పత్రం అందజేశారు. వేసవి కాలం నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్నందున శివనగర్ లోని 34,35 డివిజన్లో మిషన్ భగీరథ పనులు పూర్తిచేసి తాగునీరు అందించాలని విజ్ఞప్తి చేయగా స్పందించిన ఎమ్మెల్యే నరేందర్ మరమ్మతులు వెంటనే చేపట్టి తాగునీరు సక్రమంగా అందించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా శివనగర్ పల్లవి ఆసుపత్రిలైన్, పద్మశాలి కళ్యాణ మండపం జంక్షన్, వాసవి లైన్, పద్మావతి ఫర్నిచర్ స్టేషన్ రోడ్ లైన్, మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో డివిజన్ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారులు దృష్టికి సమస్యను తీసుకెళ్లిన స్పందించకవడంతో డివిజన్ ప్రజలు సత్యం వెంకటేశ్వర్లు సురేష్ ఎమ్మెల్యే నన్నపని నరేందర్ కు నీటి సమస్యను పవిష్క రించమని వినతి పత్రం అందజేశారు ఎమ్మెల్యేను కలిసిన వారిలో డాక్టర్ ఆనంద్ బోక్రే, డాక్టర్ ఎస్ రవీందర్. వనమాల వెంకటేశ్వర్లు, చిదూరాల వేణు, క్రిష్ణమూర్తి, మది సురేష్ కుమార్, పుట్ట రవి. బత్తుల సత్యం శ్రీధర్ తదితరులు కలిసారు.






## డివిజన్ల వారీగా ఆత్మీయ సమ్మేళనానికి కార్యకర్తలకు ఆహ్వానం



**ప్రభాతవార్త-పోచమ్మ మైదాన్**

వరంగల్ తూర్పు శాసనభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం 12,26 స్థానిక కార్పొరేటర్లు కావటి కవిత, బాలిన సురేష్ డివిజన్ల పరిధిలోని దేశాయ్‌పేట, గిర్మాజీపేట ప్రాంతాలకు చెందిన ముఖ్య కార్యకర్తలు ఇంటింటికి డివిజన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకులతో కలిసి సోల రాజు గణపతి, వేణు, దండు దయాసాగర్, పులి సురేష్, పిండి శివ నివాసాలకు వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకొని ఆత్మీయ సమ్మేళనానికి హాజరుకావాలని ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, 26వ డివిజన్ ఇంచార్జి బండారి రమేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు సోమరాతి విజయభారత్, శ్రీ దుర్గేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ ఎలకంటి సతీష్, ధర్మకర్త కూచన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వేలేరు మండల పద్మశాలి సంఘం అధ్యక్షునిగా కూరపాటి శ్రీనివాస్



**వేలేరు, ప్రభాతవార్త ఎప్రిల్ 15:**

తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆదేశానుసారంగా వివిధ మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా వేలేరు మండల కేంద్రలో పద్మశాలి సర్వసభ్య సమావేశం బిల్లా వెంకటేశ్వర్ ఆద్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హనుమకొండ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ చందా మల్లయ్య ప్రధాన కార్యదర్శి పాషికంటి రాజేంద్రప్రసాద్, కార్యదర్శి పలపదాసు శ్యామ్ కుమార్ జిల్లా మెంబర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో వేలేరు మండల పద్మశాలి నూతన కమిటీని ఏకగ్రీకంగా ఎన్నుకున్నారు. వేలేరు పద్మశాలి సంఘం మండల అధ్యక్షునిగా కూరపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా మంగల రమేష్, ప్రధాన కార్యదర్శిగా గజ్జలి రాజు, కోశాధికారిగా దొంతి లక్ష్మీనారాయణ, యుఖ్య సలహాదారులుగా బిల్ల వెంకటేశ్వర్లు, గజ్జల్లి కుమారస్వామి, జిల్లా బాధ్యలుగా కూరపాటి రమేష్, బిల్ల యాదగిరి, జిల్లా ప్రచార కార్యకర్తగా కూరపాటి రమేష్ లను ప్రకటించారు. అనంతరం ముఖ్యమైన కార్యవర్గ సభ్యులను ఓటరు పమోదు కూడా చేయడమైనదని అన్నారు. పృశాలీలందరూ సంఘటితంగా ఐకమత్యంగా ఉండి ఒకరికొకరూ సహాయంగా ఉండాలని సూచించారు.

## చాత్తాద శ్రీ వైష్ణవ సంఘం రాష్ట్రస్థాయి ప్రతినిధులకు సన్మానం

### పాల్గొన్న కార్పొరేటర్లు, ఆలయ ప్రధాన అర్చకులు

**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్:**

చాత్తాద శ్రీవైష్ణవ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు గుట్ట ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో 2 రోజులపాటు అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా రాష్ట్రస్థాయి చాత్తాద శ్రీ వైష్ణవ సంఘంలో ఇటీవల జరిగినటువంటి రాష్ట్రస్థాయి నూతన కార్యవర్గ ప్రతినిధుల ఎంపికలో వరంగల్ జిల్లా సంఘ సభ్యులకు చోటు కల్పించినందుకు గాను చాత్తాద శ్రీ వైష్ణవ సంఘ రాష్ట్ర ప్రతినిధులను, స్థానిక కార్పొరేటర్లను ఈ సందర్భంగా పూలమాల, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు రామానుజన్ జగదీశ్వర్ మాట్లాడుతూ కులమత భేదాలు లేకుండా సమానత్వమే లక్ష్యంగా అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా మనమందరం పాటుపడాలని ఇదే స్ఫూర్తితో అదేవిధంగా రాష్ట్రస్థాయిలో ఎంపిక కాబడిన అభ్యర్థులు సంఘ బలోపేతానికి మరింత కృషి చేయాలని వారికి సంపూర్ణ సహకారం అందిస్తామని వారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతాకుల సునీల్ మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సహకారంతో డివిజన్ పరిధిలో సంఘానికి కావలసిన నిధులు సమకూర్చి నూతన భవనాన్ని నిర్మించడంతో పాటు వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదుల అరుణ విక్టర్, 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, మాజీ కార్పొరేటర్ కేడల పద్మ జనార్ధన్, రాష్ట్ర సంఘంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ ఎస్పీ నర్సింహస్వామి, తిరునగరి రవికుమార్, హరిపురం రవీంద్రనాథ్, తాడూరి వెంకటేశ్వర స్వామి, దాస్యం వెంకటకృష్ణ, నేరేడు కొమ్మ హరిత జ్యోతి, జిల్లా కార్యవర్గాన్ని కూడ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు దాస్యం రంగనాథ్ స్వామి, పివిజి కృష్ణ అనిల్, దాస్యం శ్రీనివాస్, దాస్యం రవి, శేషగిరి స్వామి, నవీన్, మాజీ సర్పంచ్ పోశాల సదానందం తదితరులు పాల్గొన్నారు.





## మా కొలువులు మాకు కావాలె

### నిరుద్యోగ మార్చ్‌కు కదిలిన కాషాయపు దండు





**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ శనివారం నిర్వహించిన నిరుద్యోగ మార్చ్ భారీ ర్యాలీకి వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఎర్రబెల్లి ప్రదీప్‌రావు ఆధ్వర్యంలో ఓసిటీలోని తన క్యాంప్ ఆఫీసు నుండి దాదాపు 1000 మంది కార్యకర్తలు, పెద్ద ఎత్తున విద్యార్థులు కలిసి బయలుదేరి ర్యాలీని ఎర్రబెల్లి ప్రదీప్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజి వ్యవహారంపై ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా కాకతీయ యూనివర్సిటీ క్రాస్ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించడంతో పాటు బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్లకార్డులను ప్రదర్శిస్తూ, టీఎస్పీఎస్సీ పరీక్ష ప్రశ్న పత్రాల లీకేజీ వ్యవహారానికి సంబంధించి మంత్రి కేటీఆర్‌ను బర్తరఫ్ చేయాలని, హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పరీక్షలు రాసి నష్టపోయిన ప్రతీ విద్యార్థికి లక్ష రూపాయల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్, శ్రీనివాస్‌గౌడ్, డాక్టర్ వన్నాల వెంకట్రామణ, చింత సాంబమూర్తి, అల్లం నాగరాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల కిరణ్, ఓబీసీ మోర్చ వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిమళ్ల మహేషన, మార్టిన్ లూథర్, మంద శ్రీనివాస్, మంతెన అమరీష్, ఉప్పల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఫార్మసిస్ట్స్ అసోసియేషన్

**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:**

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి. సాంబశివరావు శనివారం జన్మదినం సందర్భంగా తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసిస్ట్స్ అసోసియేషన్ వైద్య ఆరోగ్య సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కేక్ కట్ చేయించి గజమాల వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిజిపిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తిని సుదర్శన్‌గౌడ్, ఐక్యవేదిక సెంట్రల్ కోర్ కమిటీ మెంబర్ బానోతు నెహ్రూచంద్‌నాయక్, కే. వేణుగోపాల్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు కందకట్ల శరత్‌బాబు, కార్యదర్శి వేణు నార్ల, ఏ.రమేష్, సునీల్‌జయంత్, వరంగల్ జిల్లా అధ్యక్షులు మృత్యుంజయరెడ్డి, కోశాధికారి ఏ.వెంకటరమణ, సతీషన, సుధారాణి, సృజన, సరళారాణి, అన్వేష్, శ్వేత, మమత, సునీతాదేవి, రాకేష్, విజేత తదితరులు పాలొన్నారు.



# గ్రామాభివృద్ధికి సహకరించాలి : ఎంపీవో

**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
స్టేషన్‌ఘన్‌పూర్ మండలపరిధిలోని శివునిపల్లి పట్టణ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఇన్‌చార్జి పంచాయతీ తిరునగరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో శనివారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా శివాలయంలో కడిగిన నీళ్లు గుడివెనుకాల నిలిచిపోవడం వల్ల వచ్చే దురాస్వన వల్ల గుడికి వచ్చే భక్తులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ నీళ్లపోయే విధంగా చర్యలు తీసుకోవాలని సభలో గ్రామస్తులు కోరారు. అదేవిధంగా ఓడీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో ఏర్పాటు చేయాలని పాలకుర్తి రోడ్డుకు సైడ్ డ్రైనేజీ నిర్మించాలని, శ్మశాన వాటికలో కొన్ని మరమ్మతులు చేయించాలని గ్రామసభలో గ్రామస్తులు కోరారు. ఈమేరకు ఎంపీవో సుధీర్‌కుమార్ మాట్లాడుతూ గ్రామస్తులు లేవనెత్తిన సమస్యలను పూర్తి చేస్తామని తెలిపారు. అదేవిధంగా గ్రామంలో ఏసమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకవచ్చి వాటి పరిష్కారానికి



కృషిచేయాలని ఎంపీవో కోరారు. ప్రతీ ఒక్కరు గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామాబివృద్ధికి సహకరించాలని సుధీంకుమార్ కోరారు. గ్రామసభలో ఎంపీటీసీ గుర్రం రాజు, వార్డుసభ్యుడు బూర్ల విష్ణు, వివిధ శాఖల అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశావర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని అడ్డుకుంటున్న బీజేపీ



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ**
సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలతో దేశానికే ఆదర్శంగా నిలుపుతుంటే పనికిమాలిన బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని అడ్డుకుంటుందని ఎమ్మెల్యే ముత్తిరెడ్డియాదగిరిరెడ్డి విమర్శించారు. జనగామ జిల్లా పట్టణంలోని సాయిరాం ఫంక్షన్‌హాల్‌లో జిల్లా బాయిలన్డమిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ అరవై ఏళ్లుగా దోచుకోబడ్డ తెలంగాణ రాష్ట్రాన్ని సీఎం కేసీఆర్ నాయకత్వంలో అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలతో దేశానికి ఆదర్శంగా నిలుపుతున్నారని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధిని అడుకుంటుందని ఆరోపించారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు కల్మషం లేకుండా పనిచేయాలని, ప్రభుత్వం రైస్‌మిల్లర్ల సమస్యలు ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలని, వారికి తోడుగా ప్రభుత్వం ఉంటుందన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమున, మార్కెట్ చైర్మన్ బాల్దె సిద్దిలింగం హాజరయ్యారు.

## మిత్రుని కుటుంబానికి పూర్వ విద్యార్థుల ఆర్థికచేయూత



**పాలకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
అకాలంగా మృతిచెందిన మిత్రుని కుటుంబానికి అతనితోపాటు కలిసి చదివిన పూర్వ విద్యార్థులు చేయూత అందించారు. శనివారం మండలంలోని ముత్తారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2002 పదవ తరగతి చదివిన పిండిపోలు మధుసూదన్ అనారోగ్యంతో మృతిచెందాడు. తమతో కలిసి చదివిన మిత్రుడు అకాలమరణం చెందడంతో కలత చెందిన స్నేహితులు మిత్రుని కుటుంబానికి అండగా నిలిచి ఆర్థికసాయంగా రూ.54వేలు మృతుడి కుమార్తె పేరున పోస్టాఫీసులో ఫిక్స్‌డ్ చేసి బాండ్‌ను మృతుడి కుమార్తె భావన, వర్షిణిలకు అందచేశారు. ఆపదలో ఉన్న స్నేహితుల కుటుంబాలకు చేయూత అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో చెరుకు చంద్రశేఖర్, కడపల్ల సోమేశ్వర్, ఆకుల సతీష్,బండ రామచందర్, లక్ష్మణ్‌కుమారస్వామి, తాళ్లపల్లి రాము, అంబటి రాము, యాకయయ, వెంకటేశ్వర్లు, రాజు పాల్గొన్నారు.

## కన్నారపు శివశంకర్‌కు దళితరత్న

**జనగామ కల్చరల్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్ రవీంద్ర భారతి కళావేదిక ప్రాంగణంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతియేటా అందించే దళితరత్న రాష్ట్రస్థాయి అవార్డును తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు కన్నారపు శివశంకర్ అంబేద్కర్, జగ్జీవన్‌రాం జయంతి ఉత్సవాల వరినకంగ్ కమిటీ చైర్మన్ మేడి పాపయ్య, కన్వీనర్ జేరిపోతుల పరుశరాములు చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా అవార్డు గ్రహీత శివశంకర్‌ను దళిత, గిరిజన బహుజన ప్రజాసంఘాల నాయకులు, మేధావులతోపాటు రాజకీయపార్టీల ప్రజాప్రతినిదులు, లీడర్లు ప్రత్యేకంగా అభినందించారు. తనకు శుభాకాంక్షలు తెలిపి అభినందించిన ప్రతీ ఒక్కరికి శివశంకర్ కృతజ్ఞతలు తెలియచేశారు.

## దళితరత్న అవార్డు గ్రహీత రాసమల్ల రాజుకు ఘనసన్మానం

**రఘునాథపల్లి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన రాసమల్ల రాజు ఓ దినపత్రికలో రిపోర్టర్‌గా పనిచేస్తూ దళితులకు వివిధ రకాల సేవలందిస్తున్న సందర్భంగా అంబేద్కర్ జయంతి సందర్భంగా శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో రాసమల్లరాజుకు దళితరత్న అవార్డు ప్రధానం చేశారు. దళితరత్న అవార్డు అందుకున్న రాజును శనివారం వెల్ది గ్రామ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్ ఆధ్వర్యంలో గ్రామ యువకులు, గ్రామ ప్రజల సమక్షంలో గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ సింగిరెడ్డి తిరుమల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సాయిబాబా, రాగులు అశోక్, పెద్దగోని రాకేష్, సింగపురం అఖిల్, ద్యావర రాజశేఖర్,మధు, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

**జనగామ వార్త**

## విద్యుత్ రాయితీని వినియోగించుకోవాలి



**జఫర్‌గడ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
జఫర్‌గడ్ మండలంలోని తీగారంలో శనివారం నిర్వహించిన పోల్ టు పోల్ ప్రత్యేక తనిఖీల్లో భాగంగా డీఈ ఆపరేషన్ ఘన్‌పూర్ ఎన్‌పీడీసీఎల్ మాలోతు హుస్సేన్ నాయక్ పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ సిబ్బంది వినియోగదారులకు ఉత్తమ సేవలు అందించే లక్ష్యంగా పనిచేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కాలనీ వాసులు మీటర్ల ద్వారా విద్యుత్ సరఫరా వాడాలన్నారు. అక్రమంగా సరఫరా వాడుకుంటే విద్యుత్ చౌర్యం కింద కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎస్సీ ఎస్టీ వినియోగదారులు మీసేవ ద్వారా పొందిన కుల ధ్రువీకరణ పత్రాలు సంబంధిత ఏఈ కార్యాలయంలో అందించి ప్రభుత్వపరంగా వచ్చే నెలకు వంద యూనిట్ల ఉచిత రాయితీని పొందాలన్నారు. డీఈ దత్తత గ్రామం తీగారంలోని ఎస్సీకాలనీలో కొందరు వినియోగదారులు తమ కులధ్రువీకరణ పత్రాలను సమర్పించాలు అలాగే అవగాహనతో ఆకర్షితులై 30మంది ఎస్సీ ఎస్టీ కుటుంబాలు ముందుకు వచ్చి రూ.1050చెల్లించడంతో తక్షణమే మీటర్లు మంజూరు చేసి సరఫరా ఇప్పించామన్నారు. ఇంకా మీటర్లు లేనివారికి ఈనెల మూడురోజుల్లో మీటర్లు కట్టిస్తామని గ్రామ ఉపసర్పంచ్ అనిల్ ఆధ్వర్యంలో రాసి ఇచ్చారు. కార్యక్రమంలో ఘన్‌పూర్ సబ్ డివిజన్ ఎడీఈ గడ్డం సత్యనారాయణ, జఫర్‌గడ్‌సెక్షన్ ఏఈ కొండా విశ్వసాహితీ, సబ్ ఇంజనీర్ పర్లపల్లిరాంబాబు, లైన్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మారెడినడ, లక్పతి, వాసు తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత ఆలయానికి రూ.35వేల విరాళం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
దుర్గామాత ఆలయానికి పుట్ట సుశీలదేవి-సత్తయ్య దంపతులు రూ.35వేలు విరాళంగా అందించారు. మండలంలోని కట్కూరు, వీఎస్ఆర్‌నగర్ గ్రామాలకు చెందిన పుట్ట సుశీలదేవి-సత్తయ్య దంపతులు వారి తల్లిదండ్రులు కీ.శే.పుట్ట భూదేవి నర్సయ్య జ్ఞాపకార్థం వీఎస్ఆర్ నగర్ కట్కూరు దుర్గామాత ఆలయంకు పెయింటింగ్‌ను వేయించారని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. విరాళం అందించిన వారికి ఆలయకమిటీ తరుపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో వీఎస్ఆర్ నగర్ గ్రామ సర్పంచ్ కోనేటి స్వామి, దుర్గామాత కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్య పరిష్కరించాలి

**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
మండలంలోని గ్రామాలలో నాలుగు సంవత్సరాలుగా పని చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని సర్వీస్ కాలాన్ని ప్రభుత్వం గుర్తించాలని మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ప్రశాంత్ ఆచారీ స్పష్టం చేశారు. శనివారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన పంచాయతీ కార్యదర్శులు టీపీఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మె నోటీసును ఎంపీడీవో రఘురామ కృష్ణకు అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జేపీఎస్‌గా ప్రైవేట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొఫెషన్ పీరియడ్‌లో భాగంగా పరిగణించాలని, రెగ్యులరైజ్ చేయాలన్నారు. 317జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం



చేయాలని, పరస్పర బదిలీలకు అవకాశం కల్పించాలనే డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సంబంధిత అధికారులకు అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రఘురామకృష్ణ, పలు గ్రామాల పంచాయతీ జూనియర్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## నిజాయితీని చాటిన మహిళ కండక్టర్

**పాలకుర్తి, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**



ప్రయాణీకురాలు బస్సులో సెల్‌ఫోన్ మరిచిపోవడంతో హన్మకొండ నుంచి పాలకుర్తి రూట్‌లో వేళ్లే ప్రభుత్వ బస్సులో కండక్టర్‌గా పనిచేస్తున్న గాడిపల్లి ప్రభావతి ఆ సెల్‌ఫోన్‌ను ప్రయాణకురాలుకు శనివారం అందచేశారు. హన్మకొండ నుంచి ఇప్పగూడెం వరకు ప్రయాణిస్తున్న లలిత అనే ప్రయాణీకురాలు తన 70వేల విలువైన ఫోన్‌ను మరిచిపోవడం జరిగింది. బస్సు పాలకుర్తికి చేరే సమయానికి బస్సు సీటులో పడి ఉన్న మొబైల్ ను చూసి భద్రపరిచి తమ సిబ్బంది ద్వారా విచారణ జరిపించి తిరిగి ఆ ఫోన్‌ను ప్రయాణీకురాలు లలితకు తనబాధ్యతగా అందచేసింది.

## నిరుద్యోగ మార్చ్‌కి తరలిన బీజేపీ నాయకులు



**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ పిలుపుమేరకు టీఎస్‌పీఎస్‌సీ ప్రశ్నపత్రాల లీకేజీపై నిరసనకు వరంగల్ కేయూ చౌరస్తాలో జరగబోయే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు బేజాడి బీరప్ప జెండా ఊపి అధికసంఖ్యలో వామనాలను తరలించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు సద్దిసోమిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి జూకంటి గణేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు బంగారు మహేష్, మండల ఉపాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిసాన్ మోర్చ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు సందీప్, సీతారాములు, రామయ్య, శ్రీకాంత్, జలేందరన, రామచంద్రం, నారాయణ, భాస్కర్, రాంబాబు, రమేష్, బూత్ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వార కళ్యాణం



**చిల్పూర్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వార కళ్యాణంను శనివారం అర్చకులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవానికి గ్రామస్తులు, భక్తులు పాల్గొని తిలకించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్.వెంకట్రావు, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్‌శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. స్వామివారి కళ్యాణం అనంతరం శివునిపల్లి గ్రామవాస్తవ్యులు జిల్లా రాములు-వనజ అన్నదానం నిర్వహించారు.

## మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కలిసిన సర్పంచ్ సతీష్‌రెడ్డి



**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రముఖ శైవక్షేత్రాలలో ప్రసిద్ధి పొందిన కొడ్వటూరు సిద్దేశ్వర స్వామి ఆలయఅభివృద్ధికోసం తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డిని కొడ్వటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం సిద్దేశ్వర ఆలయం అభివృద్ధికి నిధులు మంజూరు గురించి వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా గ్రామంలో నిర్మించే రేణుక ఎల్లమ్మ దేవాలయం కొరకు నిధులు మంజూరు చేయాల్సిందిగా దేవాదాయ శాఖమంత్రిని కోరినట్లు తెలిపారు. ఆయన వెంట గౌడసంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.




## పేదల సంక్షేమానికి ప్రభుత్వ ప్రాధాన్యం



**బచ్చన్నపేట, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
సీఎం సహాయ నిధి పేదలకు వరంగా మారిందని రైతుబంధు సమితి జనగామ జిల్లా అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి అన్నారు. శనివారం మండలాలతో ఆరు గ్రామాలలో 16మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు రూ.5.92లక్షలు విలువ చేసే చెక్కులను అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పేదల సంక్షేమంకోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. వేలాది మంది మధ్యతరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలోబీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడిగెం చంద్రారెడ్డి, స్థానిక సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు కుందన మల్లేశం, పర్వంత మధుప్రసాద్, ఎంపీటీసీ కర్ణాల వేణుగోపాల్, కోఆప్షన్ సభ్యుడు షబ్బీర్, వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి, గంధమల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చైర్మన్ గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను కలిసిన బీఆర్ఎస్‌వీ కోఆర్డినేటర్లు



**ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :**
బీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లుశ్రీనివాస్ యాదవ్ శనివారం తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పోరేషన్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్‌లోని జలవిహార్‌లో గెల్లు శ్రీనివాస్‌యాదవ్‌ను జనగామ బీఆర్ఎస్‌వీ జిల్లా కోఆరినడనేటర్లు మేడారపు సుధాకర్,రావుల తిరుమలరెడ్డి, జనామ జిల్లా యువజన నాయకులు కోతి ప్రవీణ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ ఉద్యమకారునికి సరైన గుర్తింపు లభించిందని హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## మహాసభను విజయవంతం చేయాలి

**జఫర్‌గడ్, ఏప్రిల్ 15 ప్రభాతవార్త :**
ఈనెల 29, 30న జనగామ జిల్లాకేంద్రంలో జరిగే తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం మూడవ మహాసభ విజయవంతం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్ అన్నారు. శనివారం మండలకేంద్రంలోని మహాసభ కరపత్రాన్ని సంఘం నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలసాధన కోసం ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ జ్యోతి రజిత, యాకయ్య, నాయకులు జ్యోతిరవి, నల్లతీగల బాలయ్య, శ్రీను, చిరంజీవి, సంతోష్, శంకర్, నర్సయ్య, యాకయ్య, సారయ్య, రూపమ్మ, భాగ్యమ్మ, సత్తమ్మ, సోమలక్ష్మి, భాగ్యలక్ష్మి, సుజాత, బుజ్జమ్మ, సుకునమ్మ పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించిన గద్దల రమేష్



**పాల్వంచ, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ అనీల్, తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజనీర్స్ అసోసియేషన్ కేంద్ర కమిటీ మెంబర్ చాట్ల శ్రీనివాసరావులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ రచన ఫలితమే భారతదేశ రాజ్యాంగం ఈ రోజున బడుగు బలహీన వర్గాల ప్రజలు ధైర్యంగా ఉన్నారంటే అందరితో సమానంగా దేశంలో హక్కుకలిగి ఉన్నారంటే దానికి కారణం అంబేద్కర్ అని అన్నారు. సర్పంచ్ గద్దల రమేష్ మాట్లాడుతూ... రాజ్యాంగ నిర్మాతగా దేశ గమనాన్ని మార్చడంలో అంబేద్కర్ పోషించిన పాత్ర చిరస్మరణీయం అని అన్నారు. ఎంతటి కష్టమైన పనైనా చిత్తశుద్ధితో పట్టుదలతో ప్రయత్నిస్తే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. కుల వివక్ష ఎదుర్కొన్న ఎక్కడ వెనకడుగు వేయలేదని ఆయన రచనలు ప్రపంచాన్ని ఆలోచింపజేశాయని కొనియాడారు. అదే స్ఫూర్తి ప్రధాత మహాజ్ఞాని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కేవీ రావు, అడ్వకేట్ అంబేద్కర్, హైకోర్టు అడ్వకేట్ కాటూరి సంజీవరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ జినుగు నాగరాజు, నిమ్మల రాంబాబు, ఉప సర్పంచ్ వెంకట నర్సమ్మ, వార్డు మెంబర్ తాళ్ల శ్రీలత, లక్ష్మి, ఆశా వర్కర్ సుజాత, వీఎస్ఎన్ మాజీ చైర్మన్ సిద్దెల శ్రీనివాస్, ఆరుద్ర సత్యనారాయణ, తాళ్ల రామారావు, మోత్కూరి శ్రీను, దాసరి వేణు, కొమ్ము మోహన్‌రావు, పూర్ణ, భాస్కర్, బుసిపాక వెంకటేష్, బర్ల బాబు, గద్దల వెంకటయ్య, కారుమంచి పిచ్చయ్య, కందుల వంశీ, జినుగు నాగరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరంగల్ సభకు తరలిన బీజేపీ నాయకులు

**భూపాలపల్లిరూరల్, ఎప్రిల్15, ప్రభాతవార్త**



వరంగల్‌లో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్‌కు జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుండి శనివారం బీజేపీ నాయకులు తరలివెళ్లారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అద్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి ఆదేశాల మేరకు పట్టణ అద్యక్షుడు సామల మధుసూదన్‌రెడ్డి ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల గణపతి, నాయకులు బట్టు రవి, దొంగల రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, దొంగల కుమార్, మందల రఘునాథ్‌రెడ్డి, కోరే సుధాకర్, జోగుల కుమార్, ఊరటి మునిందర్, సూర మహిపాల్, కడారి మాలతి, బోరం రాజయ్య, భూక్య భాగ్య, నాంపల్లి కుమార్, మోతే రమేష్, కొమ్ముల వెంకటరామిరెడ్డి, విప్లవకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## యాదయ్యకు ఘన సన్మానం

**కోల్‌బెల్ట్, ఎప్రిల్15, ప్రభాతవార్త**

భూపాలపల్లి ఏరియాలోని కేటికే ఓసీపీ 02 ఫిట్ ఇంజనీర్‌గా పని చేసిన యాదయ్య బదిలీపై ఇతర ఏరియాకు వెళుతున్న సందర్భంగా శనివారం గని ఆవరణలో శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు బడితెల సమ్మయ్య మాట్లాడుతూ ఓసీపీలో ఇంజనీర్‌గా యాదయ్య ఎనలేని సేవలు చేయటం జరిగిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ బిక్షమయ్య, టీబీజీకేఎస్ నాయకులు రత్నం సమ్మిరెడ్డి, శ్రీపతి ప్రభాకర్, బర్ల నారాయణ, పి రవీందర్, ఈ రవీందర్, బొజ్జ రాములు, సింగరెడ్డి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, మునుకుంట్ల శ్రీనివాస్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన కుటుంబాలకు సోలార్ టార్చ్‌లైట్లు అందజేత

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** మండలంలోని తోకబందాల పంచాయతీ పరిధిలోని గంద్రబంధం అనే గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కుటుంబాలకు మిషన్ ఫర్ ట్రైబ్స్ అనే కార్యక్రమంలో భాగంగా సోలార్ టార్చ్‌లైట్లను, దుస్తులు, స్నాక్స్ అందించారు. గత 25 సంవత్సరాలుగా ఆ ప్రాంతంలో నివసిస్తున్న కొన్ని కుటుంబాలకు విద్యుత్ లేక చీకటిలో ఆ కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నారని ఫౌండేషన్ సభ్యులు తెలుసుకొని దాతల సహాయంతో ఆ గ్రామ ప్రజలకు సోలార్ టార్చ్ లైట్లు, దుస్తులు, స్నాక్స్ అందించడం జరిగింది. భవిష్యత్తులో అనేక సహాయం సహకారాలు అందిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రేవంత్, ప్రణీత్, భార్గవ్, సందీప్, వినయ్, లేంటిల్, రవితేజ, రామకృష్ణలు పాల్గొన్నారు.

## అప్పుడే బిడ్డను విక్రయించిన తల్లిదండ్రులు

### - తల్లి ఒడికి చేర్చిన ఐసీడీఎస్, పోలీసులు

**పాల్వంచ క్రైం, ఏప్రిల్ 15 - ప్రభాతవార్త:** తమకు కలిసిన ఐదో సంతానాన్ని పోషించుకోలేక ఆ తల్లిదండ్రులు అప్పుడే పుట్టిన బిడ్డను అంగట్లో విక్రయించేశారు. ఈ విషయం బయటికి రావడంతో ఐసీడీఎస్, పోలీసులు స్పందించి వెంటనే ఆ బిడ్డను తల్లి ఒడికి చేర్చారు. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలిలా ఉన్నాయి... జిల్లాలోని ములకలపల్లి అల్లిగూడెం గ్రామినిక చెందిన రమేష్, లక్ష్మి దంపతులకు 5వ సంతానంగా మగ బిడ్డ పుట్టాడు. పాల్వంచలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో లక్ష్మికి కాన్పు అయింది. అయితే కాన్పులో పండంటి బిడ్డకు జన్మనివ్వగా మధ్యవర్తుల సాయంతో పాల్వంచకు చెందిన వారికి విక్రయించారు. ఆస్పత్రి ఖర్చులతో పాటు ఎంతోకొంత డబ్బులు ఇస్తామని ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఈ విషయం ఐసీడీఎస్ అధికారులకు తెలిసింది. దీంతో వారు స్పందించి ఆస్పత్రికి వెళ్లి పరిశీలించగా తల్లి లక్ష్మిని ప్రశ్నించారు. తనకేమీ తెలియదు.. తన బిడ్డను ఎవరో తీసుకెళ్లారని చెప్పారు. తన భర్త కూడా అదే సమాధానం ఇవ్వడంతో పోలీసుల సాయంతో అసలు విషయాన్ని రాబట్టారు. బాబును విక్రయించినట్లు గుర్తించి వెనక్కితీసుకొచ్చి తల్లి ఒడికి చేర్చారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయించడం సరికాదని, శిక్షార్హులవుతారని, ఇరువురు దంపతులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఐసీడీఎస్ సీడీపీవో కనకదుర్గ మాట్లాడుతూ... పోషించే స్థోమత లేకపోతే శిశువును తమకు అప్పగించాలని, పోషణ మొత్తం ప్రభుత్వమే చూసుకుంటుందని, శిశుగృహకు అప్పగిస్తామని అన్నారు. దత్తత అనేది అధికారికంగా నిబంధనల మేరకు చేసుకోవాలని సూచించారు.

## అనుమతి లేకుండా ఇసుక, మట్టి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

### - లక్ష్మీదేవిపల్లి ఎస్సై ప్రవీణ్

**లక్ష్మీదేవిపల్లి, ఏప్రిల్ 15 -ప్రభాతవార్త:** మండలంలో అనుమతులు లేకుండా ఇసుక, మట్టి, రాయి అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని లక్ష్మీదేవిపల్లి ఎస్సై జలకం ప్రవీణ్ హెచ్చరించారు. చాతకొండ నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను, హేమచంద్రాపురం నుంచి ఒక ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలించారు. అనిశెట్టిపల్లి మొర్రేడువాగు నుంచి అక్రమంగా రాత్రి వేళలో ఇసుక రవాణా చేస్తున్నారన్న సమాచారం మేకు ఎస్సై వాగులోకి వెళ్లే దారిని జేసీబీతో కందకాలు తీయించారు. మళ్లీ ఎవరైనా అక్రమ రవాణాకు పాల్పడితే పీడీ యాక్టు నమోదు చేస్తామని అన్నారు.




## ముస్లీం మైనార్టీలకు రంజాన్ కానుక

### జిల్లాకు 1500 గిఫ్ట్ ప్యాక్‌లు

### నిరుపేద ముస్లీం మైనార్టీలకు పంపిణీ

**భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా మాదిరిగా రంజాన్ పర్వదినంను పురస్కరించుకొని పేద ముస్లీం మైనార్టీలకు కానుకలను త్వరలో పంపిణీ చేసేందుకు సిద్దంగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ఏర్పాటు అనంతరం సర్వమతాలకు తగు ప్రాధాన్యతను ఇవ్వటంతో పాటు వారి వారి పండుగలను పురస్కరించుకొని ప్రతి ఏటా కానుకను ఇవ్వటం ఆనవాయితీగా తీసుకుంది. ఇందులో భాగంగా ముస్లీం మైనార్టీలకు రంజాన్, హిందువులకు బతుకమ్మ పండుగ, క్రిష్టియన్‌లకు క్రిస్మస్ పండుగల సందర్భంగా ఉచితంగా బహుమతులను పంపిణీ చేస్తున్నది. అందులో భాగంగా పేద ముస్లీంలకు రంజాన్ పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవటం కోసం ఏర్పాట్లు చేసింది. ఈనెలలో ముస్లీంలు నిర్వహించుకునే రంజాన్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు ఇప్పటికే 1500 గిఫ్ట్ ప్యాక్‌లను పంపింది. కాగా జిల్లాలోని భూపాలపల్లి నియోజక వర్గ పరిధిలోని భూపాలపల్లి, రేగొండ, గణపురం, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్లపల్లి, శాయంపేట మండలాల్లో ప్రభుత్వం నుండి వచ్చిన గిఫ్ట్ ప్యాక్‌లను ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి పంపిణీ చేయనున్నారు. ఇదిలా ఉండగా రంజాన్ పండుగను కన్నుల పండువగా జరుపుకోవటం కోసం తెలంగాణ ప్రభుత్వం గిఫ్ట్ ప్యాక్‌లో డ్రెస్ మెటేరియల్, చీర, కుర్తా, ఫైజా మాకు సంబందించిన మెటేరియల్‌ను అందజేస్తారు. ఆయా మండలాల్లో మజీద్ కమిటీల నుండి వచ్చిన నిరుపేదల వివరాలలో తహసీల్దార్‌లు లబ్ధిదారులను గుర్తించి పంపిణీకి ఏర్పాట్లు చేస్తారు. గత ఏడాది భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి చొరవతో జిల్లాకు అదనం గా మరో 1000 గిఫ్ట్ ప్యాక్‌లు రావటం జరిగింది. రంజాన్ పండుగకు ముందు ముస్లీంలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయటం కోసం నిధులను విడుదల చేయగా త్వరలో అట్టి విందును నిర్వహించుటకు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ సిద్దంగా ఉందని జిల్లా అధికారి సునిత తెలిపారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌లో ప్రవేశాలకు ధరఖాస్తుల ఆహ్వానం

**భూపాలపల్లిరూరల్, ఎప్రిల్15, ప్రభాతవార్త**

హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (పంబాపూర్)లో ఒకటవ తరగతి ప్రవేశాల కోసం భూపాలపల్లి జిల్లాలోని ఎస్సీ విద్యార్ధులు ఈనెల 17 నుండి మే 1వరకు ధరఖాస్తులు సమర్పించాలని జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి అధికారి సునిత ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాల వారికి రూ. 1,50,000, పట్టణ ప్రాంతాల వారికి రూ. 2 లక్షల ఆదాయం కలిగి ఉండాలని, ధరఖాస్తు చేసుకునే ఎస్సీ విద్యార్ధులు 01.01.2017 నుండి 31.12.2017 మధ్య జన్మించి ఉండాలని, మీ సేవా కేంద్రం నుండి కులం, ఆదాయం, నివాసం, జనన ధృవీకరణ పత్రం, తెల్ల రేషన్ కార్డు, పాస్ ఫోటోతో ధరఖాస్తు చేయాలన్నారు. పూర్తి చేసిన ధంఖాస్తులను మే 1 సాయంత్రం 5 గంటల లోపు అందజేయాలని కోరారు.

## నియామక పరీక్షలు ప్రాంతీయ బాషల్లో నిర్వహించాలి

**భూపాలపల్లి, ఎప్రిల్15, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ నియామక పరీక్షలను అన్ని ప్రాంతీయ బాషల్లో నిర్వహించాలని సేవాలాల్ విద్యార్ధి సేన రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ గుగులోత్ సంతోష్‌నాయక్ డిమాండ్ చేశారు. హిందీ, ఇంగ్లీష్ బాషల్లో మాత్రమే పరీక్షలు నిర్వహించటం వలన ఇతర ప్రాంతీయ బాషల అభ్యర్ధులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రాంతీయ బాషల్లో ఉద్యోగ నియామక పరీక్షలు నిర్వహించనందున లక్షలాది మంది నిరుద్యోగులు పరీక్షలకు హాజరు కావటం లేదని అన్నారు. రానున్న నోటిఫికేషన్‌లకు ప్రాంతీయ బాషల్లో పరీక్షలు నిర్వహించాలని కోరారు.

# సమ్మెకు సిద్ధమవుతున్న పంచాయతీ అధికారులు

## -ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలి- 28నుండి సమ్మెకు పిలుపు



మహబూబాబాద్ రూరల్, (ప్రభాతవార్త) గ్రామపంచాయతీలో అధికారులుగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి రాష్ట్రప్రభుత్వం ఇచ్చిన మాటను అమలుచేయకపోవడంతో ఈ నెల 20నుండి రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మెకు సద్ధమవుతున్నారు. దానిలో భాగంగానే శనివారం జిల్లాకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో అధికారులకు సమ్మెకు సంబందించిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు జి.సుందర్ మాట్లాడుతూ.. 2018 జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నోటిఫికేషన్ ప్రకారం 2019లో గ్రామపంచాయతీలో విదుల్లో చేరగా నోటిఫికేషన్ ప్రకారం ప్రభుత్వం ఇచ్చిన హామి 2022నాటికి పూర్తికాగా ఇప్పటికీ గ్రామపంచాయతీ కార్యదర్శులను పూర్తిస్థాయి ఉద్యోగులుగా నియమించలేదని తెలిపారు. గతంలో అనేకసార్లు గ్రామపంచాయతీ అధికారుల సమస్యలను పరిష్కారంచేయాలని విన్నవించుకున్నా ఇప్పటికీ పరిష్కారం కాలేదని 2023నుండి రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న ప్రతి అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలుచేయడం జరుగుతుందని అయినా ప్రభుత్వం చిన్నచూపు చూడడం వలనే అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్‌చేస్తూ జీవో విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాల ప్రవేశ కాలాన్ని సర్వీస్‌కాలంగా గుర్తించాలన్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న ఓట్‌సోర్సింగ్ గ్రామపంచాయతీ కార్యదర్శులను అందరిని ప్రమోట్‌చేస్తూ పనిచేసిన కాలాన్ని ప్రొబెషన్ పిరియడ్‌లో భాగంగా పరిగణలోకి తీసుకొని వారిని కూడా రెగ్యులర్ చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ కార్యదర్శుల క్యాడర్‌స్ట్రెంత్‌ను నిర్ధారించి ప్రకటించాలని, మరణించిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలలో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు. అర్హులైన సినియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలన్నారు. 317జీవో వల్ల నష్టపోయిన పంచాయతీ కార్యదర్శులకు న్యాయం చేయాలని, బదిలీలకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి శేఖర్, కోశాధికారి జి.పార్వతి, జిల్లా కోశాధికారి కె.ఉమేష్, కుమారస్వామి, శ్రీనివాస్, మహేష్, ఉమారాణి, కృష్ణవేణి, రజిత, మహేశ్వరి, వెంకన్న, వీరన్న, ఉపేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరిస్తా: ఎమ్మెల్యే శంకర్‌నాయక్

మహబూబాబాద్, ఏప్రిల్15, (ప్రభాతవార్త) మున్సిపాలిటీ కేంద్రంలోని పలు కాలనీల్లో పేరుకపోయిన సమస్యలన్నింటిని పరిష్కరిస్తానని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. శనివారం మున్సిపల్ పరిధిలోని 6,7వ వార్డులలో పర్యటించి ప్రజల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి వార్డుకు కేటాయించిన రూ.50లక్షలతో అభివృద్ధి పనుల ఎంపిక కొరకు నాయకులతో కలిసి వీదివీది తిరుగుతూ అవసరమయ్యే పనులను ప్రజల సమక్షంలో ఎంపిక చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో ప్రతి వీదిని ఒక అద్దంలా తీర్చిదిద్దుతానని హామి ఇచ్చారు. ఏ చిన్న సమస్య ఉన్నా నేరుగా నా వద్దకు వచ్చి చెప్పిన వెంటనే పరిష్కరిస్తానని అన్నారు. ప్రతివార్డులో మిషన్‌భగీరథ ద్వారా మంచినీటి సౌకర్యం కల్పించడం జరిగిందని, నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం ఇల్లు అందేవిధంగా కృషిచేస్తానన్నారు. అదేవిధంగా బేతోల్‌తండాలో ఒక పెద్దమనిషిని పిలిచి తాతా నీకు పెన్షన్ వస్తుందా అని అడగగా అతను బదులుగా వస్తుందని సంతోషంతో చెప్పాడు. ఇంకా ఏమైనా సమస్య ఉందా అని అడగగా



అలాంటివి ఏమి లేదు తెలంగాణ రాష్ట్రం వచ్చాక మా సమస్యలన్ని తీరిపోయాయని బదులిచ్చాడు. ఈ కార్యక్రమంలో గోగుల రాజు, దార యాదగిరి, సంతోష్, రాంజీ, బాబా, ఎలెందర్, దొలగర్ శంకర్, జన్ను మహేందర్, కిరణ్, మధు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలి

**-అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్**



మరిపెడ, ఏప్రిల్15, (ప్రభాతవార్త) మున్సిపాలిటీకేంద్రంలో ప్రజలకు అనుగుణంగా అభివృద్ధి పనులను చేపట్టాలని మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ అభిలాషఅభినవ్ అన్నారు. శనివారం మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ.. తొలుత పట్టణంలోని 8వ వార్డు పరిధిలోని కొప్పెర్ల బోడువద్ద ఎకరం స్థలంలో నిర్మిస్తున్న వైకుంఠదామాన్ని పరిశీలించారు. ఏర్పాటు చేయాలని రెవెన్యూశాఖ అధికారులను ఆదేశించారు. హద్దులు ఏర్పాటు చేసిన వెంటనే వైకుంఠదామం చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. వైకుంఠదామం పనులను బడ్జెట్‌కు లోబడి ఉండేలా చూడాలని, వెయిటింగ్ గదులు, స్నానపుగదులు, ఖనన స్థలం ఆఫీస్‌గది వంటి నిర్మాణ పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. వైకుంఠదామంలో ఏర్పాటు చేసే శివుడి ప్రతిమ ప్రత్యేక ఆకర్షణగా నిలిచేలా ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మరిపెడలో నర్సరిని పరిశీలించి మొక్కల వద్ద సూచిబోర్డులు ఏర్పాటు చేయాలని, నర్సరీ పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. పట్టణంలో వెటర్నరి ఆసుపత్రి, డాగ్స్‌కేర్ సెంటర్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మున్సిపల్‌పార్కును సందర్శించారు. అదేవిధంగా రూ.1.50కోట్లతో నిర్మిస్తున్న పార్కుకు మెంటెనెన్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదేవిధంగా మోడల్ వెజ్ మార్కెట్ భవనం పైఅంతస్తుకు మెట్లు ఏర్పాటు చేసి అద్దెకు ఇచ్చి పట్టణ ఆదాయాన్ని సమకూర్చుకోవాలన్నారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయసంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, మున్సిపల్ చైర్మన్ సిందూర రవినాయక్, కమీషనర్ రాజు, తహశీల్దారు పిల్లి రాంప్రసాద్, సుదర్శన్‌రెడ్డి, చందురెడ్డి, మున్సిపల్ సిబ్బంది అశోక్, నాగరాజు, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి:ఇంచార్జ్ డిఎస్పి



మహబూబాబాద్, ఏప్రిల్15, (ప్రభాతవార్త) జిల్లాలో ప్రతి ఒక్కరు కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మహబూబాబాద్ ఇంచార్జ్ డిఎస్పి రమణబాబు అన్నారు. శనివారం జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్ కాన్ఫరెన్స్ హాలులో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ట్రాఫిక్ సిబ్బంది విదులు, ఈ చలాన్ నమోదుచేసే విధానంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, డంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిపై ఆన్‌లైన్‌లో కేసునమోదు చేయడం, కోర్టులో చార్జిషీట్ దాఖలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. వాహనదారులపై విది నిర్వహణలో వ్యవహరించేతీరు, వాహనాలను జప్తుచేసే విదానాన్ని వివరించారు. చట్టవ్యతిరేకంగా, నిబంధనలు అతిక్రమించేవారికి శిక్షలు పడేవిధంగా అధికారులు పనిచేయాలని సూచించారు. ద్విచక్రవాహనాలు నడిపేవారు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అన్నారు. కారునడిపే వారు సీటుబెల్ట్ పెట్టుకోవాలన్నారు. అధికారులు ప్రతి ఒక్కరు సిపిఆర్(శ్వాస అందించే ప్రక్రియ) గురించి అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రైమరి హెల్త్‌కేర్ డాక్టర్‌ను పిలిపించి సిపిఆర్ చేసే విధానాన్ని సిబ్బందికి చూపించారు. ఈ కార్యక్రమంలో టౌన్ సిఐ సతీష్, రూరల్ సిఐ రమేష్, ఎస్సై రవి, గోపి, ట్రాఫిక్ ఎస్సై భద్రునాయక్, బ్లూకోల్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## నేడు మోడల్ పరీక్ష

మహబూబాబాద్, ఏప్రిల్15, (ప్రభాతవార్త) తెలంగాణ స్టేట్ మోడల్ అడ్మిషన్ పరీక్ష నేడు జరుగనుందని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రామారావు శనివారం ఒక ప్రకటనలో పెర్కొన్నారు. జిల్లాలో మొత్తం 11సెంటర్‌లలో పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దీనికి 1737మంది విద్యార్థులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగుతుందని, అలాగే మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు జరిగే 7వ తరగతి పరీక్షకు 557మంది, 8వ తరగతికి 507మంది, 9వ తరగతికి 318మంది మొత్తం 1455మంది విద్యార్థులు హాజరవుతారని అన్నారు. విద్యార్థులు ఒక గంట ముందుగానే పరీక్ష హాలుకు చేరుకోవాలని, పూర్తి వివరాలకు ఏసిజీఈ మదుల శ్రీరాములును చరవాణి ద్వారా సంప్రదించాలని సూచించారు.

## విమలా రణదీవే స్ఫూర్తితో మహిళలు పోరాడాలి



మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఏప్రిల్15, (ప్రభాతవార్త) స్వాతంత్రోద్యమ నాయకురాలు, ట్రేడ్ యూనియన్ నాయకురాలు విమల రణదీవే పోరాట స్ఫూర్తితో శ్రామిక మహిళలు తమ హక్కుల సాధనకై పోరాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. శనివారం విమల రణదీవే 108వ జయంతి వారోత్సవాల్లో భాగంగా సిఐటియు కార్యాయలంలో ఆమె చిత్రపటానికి మహిళ జిల్లా కన్వీనర్ మౌనిక, తోట పుష్పలతో కలిసి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తోట పుష్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. విమల రణదీవే 12ఏళ్ల వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని జైలు జీవితం గడిపారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాల వలన మహిళల హక్కులు కాలరాయడంతోపాటు భద్రత లేక దౌర్జన్యాలు పెరిగిపోతున్నాయని ఆరోపించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పురుషులతో సమానంగా స్త్రీలకు వేతనాలు ఇవ్వాలని, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇండ్లులేని వారికి ఇళ్ల స్థలాలు, స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. శ్రామిక మహిళలు ఐక్యంగా పోరాటాలు నిర్వహించినప్పుడే విమల రణదీవేకు అర్పించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మెట రాజమౌళి, వెలిశాల సుధాకర్, నీలం కృష్ణవేణి, స్నేహబిందు, కొత్త రజిని, యూస్నీ, సరస్వతి, రేణుక, అరుణ, సమత తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

మహబూబాబాద్, ఏప్రిల్15, (ప్రభాతవార్త) నిరుద్యోగ యువతియువకులకు ఐటిడిఏ ఏటూరునాగారం ఆధ్వర్యంలో జిల్లాలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రాజెక్టు అధికారి అంకిత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా యూత్ ట్రైనింగ్‌సెంటర్‌లో 19సంవత్సరాల నుండి 28సంవత్సరాల మధ్య వయసుగల జిల్లా గిరిజన నిరుద్యోగులకు 60రోజుల పాటు హోటల్ మెనేజ్‌మెంట్, సోలార్ టెక్నిషియన్, జివిస్టి ఎగ్జిక్యూటివ్ కోర్సుల యందు ఉచిత శిక్షణ, వసతి కల్పించడం జరుగుతుందన్నారు. హోటల్‌మెనేజ్‌మెంట్, సోలార్ టెక్నిషియన్ కోర్సులకు పదవ తరగతి ఆపైన విద్యార్హత కలిగిన వారు అర్హులని, జివిస్టి కోర్సుకు ఇంటర్మిడియేట్ ఆపైన చదువుకున్న వారు అర్హులని తెలిపారు. శిక్షణ అనంతరం వివిధ ప్రముఖ ప్రైవేట్ కంపెనీలలో ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ నెల 25లోపు పాత కలెక్టర్ కార్యాలయం యూత్ ట్రైనింగ్ సెంటర్ నందు సంప్రదించాలని, పూర్తి వివరాలకు 9490341911, 8790853504 నెంబర్లను సంప్రదించాలని పెర్కొన్నారు.

## హరిసింగ్ జన్మదిన వేడుకలు

గార్ల, ఏప్రిల్15 (ప్రభాతవార్త): ఇల్లందు వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ బాణోత్ హరిసింగ్ నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. శనివారం ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, రైతుబంధు మండల అధ్యక్షులు పానుగంటి రాధాకృష్ణ, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు శీలంశెట్టి రమేష్, మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సీలాల్, నాయకులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మదిన కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఆసుపత్రిలోని రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్ పంపిణి చేశారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య : డిఈఓ

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రామారావు అన్నారు. శనివారం మండలంలోని నాంచారి మడూరు, గోపాలగిరి, చెర్లపాలెం గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ.....ప్రభుత్వ పాఠశాలల్లో అనుభజ్ఞులైన అర్హత కలిగిని భోదన సిబ్బందితో కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా విద్యార్ధులకు నాణ్యతతో కూడిన విద్యను అందిస్తున్నారన్నారు. బట్టి చదువుకు స్వస్తి పలికి ప్రయోగాత్మక, గుణాత్మక విద్యకు ప్రాధ్యాన్యం ఇస్తున్నామని, డిజిటల్ విద్యను అందిస్తు న్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న మన ఊరు మన బడి కార్యక్రమంతో పాఠశాలల రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఆంగ్ల విద్యకు ప్రాధాన్యం ఇస్తూ, విద్యార్ధులకు భోదన అందిస్తున్నా మన్నారు. ఉపాధ్యాయులు సమ యపాలన పాటించి విద్యార్ధుల అభివృద్దికి పాటుపడాలని కోరారు. ఈ కార్య క్రమంలో ఏఎంఒ బుచ్చయ్య, ఎంఈఓ గుగు లోతు రామునాయక్, ఎచ్ఎంలు రఘునందన్ రావు, బాబు నాయక్, వెంకటేశ్వర్లు, తండా ప్రభాకర్, శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులను క్రమబద్దీకరించాలి

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త




నాలుగేండ్ల ప్రొబేషన్ కాలాన్ని పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్య దర్శులను క్రమబద్ధీకరించాలని అసంఘం మండల అధ్యక్షులు ఏ దేవయ్య డిమాండ్ చేశారు. శనివారం ఈ మేరకు పంచాయతీ కార్యదర్శుల మండల సంఘం ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని తెలిపి, వినతి పత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి 2023 ఏప్రిల్ 11నాటిని నాలుగు సంవత్సరాలు ప్రొబెషనరీ కాలాన్ని ముగించుకున్నప్పటి రెగ్యులైజ్ చేయకపోవడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వూలు 26 ప్రకారం జేపిఎస్‌లను ఏప్రిల్ 1వ తారీఖు నుండి రెగ్యులర్ ఉద్యోగులుగా పరిగణించాలన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని పని ఒత్తిడి ఉన్నా, విజయవంతం చేశామన్నారు. కార్యదర్శుల కృషివల్లనే నేడు కేంద్రప్రభుత్వం నుండి ఉత్తమ పంచాయతీలుగా అవార్డులు దక్కుతున్నా యన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తమ సేవలను గుర్తించి క్రమబద్ధీకరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి సీనియర్ కార్యదర్శి రమేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ కార్యదర్శులు నరేష్, ఉపాధ్యక్షులు జి రాజు, కోశాధికారి సిఎచ్ ఉషా జూనియర్ కార్యదర్శులు శ్రీను, మాధవి, మౌనిక, శోభ, సుధాకర్, ముత్యేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య సహకార సంఘం ఎన్నిక

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



మండలంలోని చింతలపల్లి మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఎన్నికను శనివారం మత్స్యశాఖ సీనియర్ ఇన్‌స్పెక్టర్ యాకుబ్ అలీ పర్యవేక్షణలో చింతలపల్లిలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షునిగా కుంట దేవేందర్, ఉపాధ్యక్షులుగా కుంట రవి, కార్యదర్శిగా కుంట వాసు, కార్యవర్గ సభ్యులుగా కుంట యాకన్న, కంట రమేష్, కుంట సాయిలు, సంతోష్, సంపత్‌లు నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట సోమన్న, అశోక్, ఉప్పలయ్య, వంశీ, కమలాకర్, వెంకటేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సమ్మె నోటీసులు ఎంపీడీవోకు అందజేత

వీర్నపల్లి, ప్రభాతవార్త :



వీర్నపల్లి మండల కేంద్రంలో శనివారం పంచాయతీ కార్యదర్శుల సమైఖ్య కమిటీని ఎన్నుకున్నారు. నఅధ్య క్షుడిగా బానోతు రాజు నాయక్, ఉపాధ్యక్షుడిగా గొల్లపల్లి కృష్ణ, కోశాధికారిగా ఉస్మాన్‌లు ఏకగ్రీవ మయ్యారు. ప్రధాన కార్యదర్శిగా బొల్లారపు కృష్ణ, సలహాదారులుగా పురుషోత్తం, గౌరవ సలహాదారులుగా తిరుపతిలు వ్యవహరించనున్నారు. తర్వాత ఎంపీడీవో నరేష్‌కు సమ్మె నోటీసులు అందజేశారు. నాలుగేళ్ల గడుస్తున్నా పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చెయ్యలేదని ఆరోపించారు. పని ఒత్తిడిని తగ్గించి న్యాయపరమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు.

## రాజన్న హుండీ ఆదాయం రూ. 1 కోటి 46 లక్షలు

వేములవాడ, ప్రభాతవార్త :



వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారికి భక్తులు సమర్పించిన వివిధ కానుకల ద్వారా కోటి 46 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత 18 రోజులుగా భక్తులు స్వామివారికి సమర్పించిన వివిధ కానుకల హుండీలను ఆలయ ఓపెన్ స్లాబ్ ప్రాంగణంలో లెక్కింపు జరిపారు. ఈ లెక్కింపులో నగదు రూపేణా 1 కోటి 46 లక్షలు 94 వేల 33 రూపాయలు, బంగారం 550 గ్రాములు, వెండి 13 కిలోల 100 గ్రాములు ఆదాయంగా సమకూరినట్లు తెలిపారు.

## రోడ్లపై ధాన్యం ఆరబోస్తే చట్టరీత్యా చర్యలు

గంభీరావుపేట, ప్రభాతవార్త :

నిబంధనలకు విరుద్ధంగా కోతలకు వచ్చిన వరి ధాన్యాన్ని రోడ్లపై ఆరబోస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఎస్ఐ మహేష్ హెచ్చరించారు. శనివారం మండలంలోని పలు గ్రామాల రైతులకు ముందస్తు నోటీసులు జారీ చేశారు. ఏఎస్ఐలు ప్రభాకర్‌రెడ్డి, బాబుల ఆధ్వర్యంలో మండల పరిధిలోని నాగంపేట లక్ష్మీపూర్ తండా పొన్నాలపల్లి గ్రామాల రైతులకు నోటీసులు జారీ చేయడంతో పాటు ఆయా గ్రామపంచాయతీ ఆవరణలో నోటీసులను అతికించారు. రోడ్లపై ధాన్యం ఆరబోసి ధాన్యం కుప్పలపై నల్లటి కవర్లు కప్పి కుప్పల చుట్టూ రాళ్ళు కట్టెలు, టైర్లు పెట్టడం మూలంగా దారిన వాహనాల ద్వారా వెళ్లే ప్రయాణీకులు ప్రమాదానికి గురవుతున్నారని ఎస్ఐ తెలిపారు. కొన్నిచోట్ల ప్రమాదం జరిగి వ్యక్తులు చనిపోయినట్లు వివరించారు. ఎవరైనా రైతులు రోడ్లపై ధాన్యం ఆరబోసి ప్రమాదం జరిగిన పక్షంలో వారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహజన్ ఆదేశాలకు రైతులకు ఆయా గ్రామపంచాయతీలకు ముందస్తు నోటీసులు జారీ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

# తొర్రూరు వార్త

## దొంగతనం కేసులో నిందితుడు అరెస్టు

నెల్లికుదురు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని పిఏసీఎస్‌లో మార్చి 21,2023న జరిగిన రాత్రి దొంగతనానికి పాల్పడిని నిందితున్ని అరెస్టు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ....మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో దొంగతనం జరిగిన క్రమంలో ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టగా శివసాయి తండ్రి సుధాకర్, మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిని నిందితున్ని పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని, నిందితుని వద్దనుండి 2 ఇన్వర్టర్ బ్యాటరీలు, 1లాప్‌టాప్, ఎల్‌జి టివిని సేకరించినట్లు తెలిపారు.

## నిరుద్యోగ సభకు తరలిన బిజెపి శ్రేణులు

తొర్రూరు రూరల్, ఏప్రిల్ 15, ప్రభాతవార్త



బిజెపి ఆధ్వర్యంలో చేపట్టిన వరంగల్ నిరుద్యోగ మార్చ్ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి తరలివెళ్ళగా, బిజెపి నియోజకవర్గ ఇంచార్జీ సోమయ్య ముఖ్య అతిధిగా హజరై జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్రంలో లీకేజీ ప్రభుత్వం రాష్ట్రాన్ని ఏలుతుందన్నారు. టిఎస్‌పిఎస్సీ పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించడంతోపాటు ఐటి మంత్రి కేటిఆర్‌ను మంత్రి పదవినుండి తొలగించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేసిన కేసిఆర్ ప్రభుత్వం కూలిపోయి, రానున్న ఎన్నికల్లో బిజేపి ప్రభుత్వం రానుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపి తొర్రూరు శాఖ అధ్యక్షులు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా కార్యదర్శి పరుపాటి రాం మోహన్‌రెడ్డి, రచ్చ కుమార్, రూరల్ మండల అధ్యక్షులు బొచ్చు సురేష్, జిల్లా నాయకులు మంగళపల్లి యాకయ్య, బొమ్మనబోయిన కుమార్, పైండ్ల రాజేష్, జలగం రవి, విజయ్ కుమార్, కాగు నవీన్, గందం రాజు, సురేష్, నూకల నవీన్, సిఎచ్ శ్రీనివాస్, శివ, సాయి, శ్రీకాంత్, సిద్ధు, ఉదయ్, కొండ యాకన్న తదితరులు పాల్గొన్నారు.

## సకాలంలో పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలి

### - జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



పెద్దపల్లి మార్కెట్ యార్డ్‌కు పత్తిని తీసుకొని వచ్చే రైతులు పత్తిలో 12శాతం మించకుండా తేమ ఉండే విధంగా చూసుకోవాలని, 8.30 గంటల లోపే పత్తిని మార్కెట్ యార్డ్‌కు తీసుకు రావాలని జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. గేట్ వద్ద తేమ కొలిచే యంత్రంతో పత్తి తేమ శాతం చూపబడుతుందని, 12శాతం మించి తేమ ఉంటే పత్తి వాహనాలను తిరిగి వాపస్ పంపించడం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లోనూ అధిక తేమ ఉన్న పత్తిని మార్కెట్ యార్డ్‌లో కొనుగోలు చేయరని తెలిపారు. రైతులు ఈ విషయాన్ని గమనించి, క్రయ విక్రయాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సహకరించాలని కోరారు.

# దళితరత్న అవార్డు అందుకున్న సర్పంచ్

కేసముద్రం (ఇనుగుర్తి), ఏ ప్రిల్ 15, ప్రభాతవార్త

ఇనుగుర్తి మండల కేంద్ర సర్పంచ్ దార్ల రామ్మూర్తి దళితరత్న అవార్డు అందుకున్నారు. ఈమేరకు ఈనెల 14న అంబేడ్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఉత్సవాల్లో నిర్వాహకులు జంగా శ్రీనివాస్, మేడి పాపయ్యల చేతుల మీదగా సర్పంచ్ ఈ అవార్డును అందుకున్నారు. దళిత, సామాజిక ఉద్యమకారుడిగా గత కొన్ని సంవత్సరాలుగా తన సేవలం దిస్తున్న సర్పంచ్ రామ్మూర్తి దళితరత్న అవార్డు అందుకోవడం హర్షణీయమని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌ను శాలువాతో సత్కరించారు. ఇనుగుర్తిని ఉత్తమ గ్రామపంచాయతిగా తీర్చిదిద్ది జాతీయ అవార్డుకు ఎంపికయ్యేలా సర్పంచ్ రామ్మూర్తి కృషి చేయడం పట్ల కూడా ఎంపి రవిచంద్ర హర్షం వ్యక్తం చేసారు. ఇదిలా ఉండగా సర్పంచ్ దళితరత్న అవార్డు అందుకోవడం పట్ల గ్రామ ప్రజలు, బంధువులు కూడా హర్షం వ్యక్తం చేసారు.



## అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అభినందన

గంగారం, ఏ ప్రిల్ 15, ప్రభాతవార్త



మారుమూల గిరిజన ప్రాంతమైన మండలంలోని తిర్మలగండి గ్రామానికి చెందిన బానోతు బాలాజీ యుజిసి నెట్‌లో అర్హత సాధించి అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియామకం కావడం పట్ల మండల ప్రజలు ఆయనను అభినందించారు. తల్లి సోమ్లి కూలీ పనులు చేసుకుంటూ కొడుకును కష్టపడి ఉన్నత చదువులు చదివించగా అందుకు తగిన రీతిలో పట్టుదలతో కృషి చేసి చదువుల్లో ప్రతిభను ప్రదర్శించిన బాలాజీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉన్నతస్థానాన్ని పొందడం పట్ల హర్షం వ్యక్తం చేసారు.

## పెద్దఎల్లాపురంలో సోమన్న వర్థంతి సభ



గంగారం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండలంలోని పెద్దఎల్లాపురం గ్రామంలో సిపిఐఎంఎల్ ఎన్డీపార్టీ దివంగత నేత మాదారపుం సోమన్న ప్రథమ వర్థంతి సభ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎన్డీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పార్టీ జిల్లా నాయకుడు గుజ్జు దేవేందర్ మాట్లాడుతూ సోమన్న అనేక ప్రజా ఉద్యమాల్లో ముందు వరసలో నిలిచి ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొన్నారన్నారు. తన తుదిశ్వాస వరకు పీడిత ప్రజల కొరకు పోరాడాడని, ఆయన ఆశయసాధనతో ముందుకు నడవాలని కోరారు. ఈ వర్థంతి సభలో ఎన్డీ నాయకులు యాదగిరి, యుగేంధర్, బుచ్చిరాములు, రామచంద్రు, జీవన్, రాజమల్లు, నరేష్, భూర్క వెంకటయ్య పాల్గొన్నారు.

## గూడూరులో కోవిడ్ కేసులు

గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గూడూరులో ఇటీవల కొన్ని రోజులుగా కోవిడ్ కేసులు బయట పడుతున్నాయి. అస్వస్థతతో ఆసుపత్రులకు వెళుతున్న వారిలో కొందరికి కోవిడ్ టెస్టులు చేస్తున్న క్రమంలో పాజిటివ్‌గా వైద్యులు గుర్తించినట్లు తెలిసింది. ఇందులో ముగ్గురు స్థానిక గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉండగా పట్టణానికి చెందిన మరో వ్యక్తికి కోవిడ్ ఉన్నట్లు గుర్తించినట్లు వైద్యులు తెలిపారు. ఈనెల 8న, 10న గూడూరు సిహెచ్‌సిలో కోవిడ్ టెస్టులు నిర్వహించగా ఈ నలుగురికి పాజిటివ్ వచ్చిందని అయోధ్యాపురం పిహెచ్‌సి వైద్యాధికారిణి యమున తెలిపారు. కాగా వారిని క్వారంటైన్‌కు తరలించడం జరిగిందని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని తెలిపారు. ఇదిలా ఉండగా కోవిడ్ టెస్టుల్లో కొందరికి పాజిటివ్ వస్తున్నట్లు బయట పడుతున్నా ప్రజలు కోవిడ్ నిబంధనలు పాటిస్తున్న దాఖలాలు లేవు, మాస్కులు ధరించడం పూర్తిగా వదిలేసారు. స్థానికంగా కోవిడ్ కేసులు వెలుగు చూస్తున్న క్రమంలో ప్రజలు కనీస జాగ్రత్తలు పాలించాల్సిన అవసరం ఉంది.

## బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నర్సయ్య

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



2023-24సంవత్సరానికి గానూ కోరుట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా బద్ది నర్సయ్య ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అడ్‌హాక్‌కమిటీ సభ్యులు నన్నపరాజు శ్రీనివాస్‌రాజు, ఆడెపు వినోద్, గాంధారి శ్రీనివాస్‌లు తెలిపారు. ఉపాధ్యక్షునిగా కొంపల్లి సురేష్, ప్రధాన కార్యదర్శిగా బైరి విజయ్‌కుమార్, సహాయ కార్యదర్శి సుతారి శ్రీనివాస్, కోశాధికారిగా చిలివేరి రాజశేఖర్, క్రీడా, సాంస్కృతిక కార్యదర్శిగా ఎండి.ఎజాజ్, లైబ్రరీ కార్యదర్శి చింతకింది ప్రేమ్‌కుమార్, సీనియర్ ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా మచ్చ వెంకటరమణమూర్తి, తోట ఆంజనేయులు, వందన, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా వనతడుపుల అరుణ్ కుమార్, సంగ విజయసాయి, ఎండి.ఫసియొద్దీన్‌లు ఎన్నికయ్యారు.

## నీలి సైనికుల భారీ ప్రదర్శన



గోదావరిఖని, ప్రభాతవార్త.

విశ్వ మానవుడు, అణగారిన జాతుల ఆశా దీపం, రాజ్యాంగ నిర్మాత, నీలి వీరయోధుడు భారత రత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామగుండం పట్టణంలో శుక్రవారం రాత్రి నీలి సైనికులా భారీ ప్రదర్శన జరిగింది. పట్టణంలోని రైల్వే స్టేషన్ ఏరియా నుంచి అంబేద్కర్‌ను స్మరిస్తూ దళిత, బహుజన సంఘాల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు మధ్య ర్యాలీ చేపట్టారు. ర్యాలీ ప్రారంభించిన అనంతరం దళిత సంఘాల నాయకులు ఇరికిల్ల రాజనర్సు, తగరపు శంకర్, ఇంజపురి పులేందర్, ఇరికిల్ల నర్సయ్య, వడ్డెపల్లి సురేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని తెలిపారు. దళితులు, బహుజనులు ఐక్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వందలాది మంది అంబేద్కర్ వాదులు, నీలి సైనికులు, దళిత బహుజన సంఘాల యువ నేతలు నీలి జెండాలు చేతబూని మార్చ్ నిర్వహించారు. దళిత సంఘాల ఆట పాటలు అలరించాయి. కార్యక్రమంలో భూష్పక సంతోష్, ఆసంపల్లి ఉదయ్ కిరణ్, కొండల రాజేందర్, భూష్పక సదానందం, రాయపాక సైనిష్ వర్మ, మనుమన్ల స్వామి, భూష్పక ప్రేమ్ కుమార్, కొత్తూరు రాము, అకాడ ప్రదర్శన మాస్టర్స్ బోయపోతు రామ, ఒర్సు లక్ష్మణ్,తదితరులున్నారు.

## దంత సంరక్షణపై అవగాహన



గూడూరు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

గూడూరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం దంత సంరక్షణపై పిల్లలకు అవగాహన కలిగించే కార్యక్రమం చేపట్టినట్లు సిహెచ్‌సి దంత వైద్య నిపుణుడు డాక్టర్ భరత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమీషనర్ ఆదేశాల మేరకు దంత సంరక్షణపై ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో దంత సంరక్షణపై ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన ఈ అవగాహన కార్యక్రమంలో టూత్ బ్రష్, పేస్టును ఉపయోగించి దంతాలను ఎలా శుభ్రం చేసుకోవాలనే టెక్నిక్స్‌ను వివరించారు. పిల్లల నోరు, దంత సంరక్షణ చర్యల పట్ల తల్లిదండ్రులు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలిన ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, ఎంపిటిసి కత్తి స్వామి, ఉపాధ్యాయ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్ఐ




కేసముద్రం, ఏ ప్రిల్ 15, ప్రభాతవార్త

మండలంలోని కల్వల గ్రామంలో అక్కడి జైభీం యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎస్ఐ తిరుపతి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చెడు వ్యసనాల బారిన పడకుండా సమాజహితమైన కార్యక్రమాలవైపు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంజీవరెడ్డి, మార్కెట్ డైరెక్టర్ భద్రాద్రి, వార్డు సభ్యులు గంగి శ్రీను, కొంటం శ్రీను, కందిపాటి మాధవిశ్యాం, జల్లె లచ్చయ్య, మోడెం వెంకన్న, జైహింద్‌రెడ్డి, రాంచంద్రు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సాయం

కేసముద్రం, ఏప్రిల్ 15, ప్రభాతవార్త

మండలంలోని విలేజి కేసముద్రంలో ఇటీవల మృతి చెందిన గుండు కొమురమ్మ కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ ఓబిసి విభాగం జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్న ఆధ్వర్యంలో శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా క్వింటా బియ్యం వారికి అంజేసారు. కార్యక్రమంలో కనుకుల రాంబాబు, నామాల అశోక్, కీర్తి సురేందర్, జూకంటి వెంకన్న, ఎస్‌కె పాష పాల్గొన్నారు.

## బకాయిలను విడుదల చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శేర్ నర్సారెడ్డి అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్‌షిప్, ఫీజురియంబర్స్‌మెంట్ రూ. 32వందల కోట్ల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం వహిస్తునందన్నారు. కోర్సు పూర్తైన విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకోవడానికి వెళ్లడం కోసం తమ సర్టిఫికేట్లను ఇవ్వాలని కళాశాల యాజమాన్యాలను అడిగితే ఫీజు రియంబర్స్ రాలేదని, ఫీజులు చెల్లిస్తేనే సర్టిఫికేట్లు ఇస్తామని చెబుతున్నారన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడకుండా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# రామప్పలో ప్రపంచ వారసత్వ ఉత్సవాలు

## హాజరుకానున్న ప్రముఖులు మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, సంగీత దర్శకులు శివమణి, చిరంజీవి, బలగం టీం

**ములుగు, ఏప్రిల్ 15, ప్రభాతవార్త :** ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ప్రాంగణంలో ప్రపంచ వారసత్వ దినోత్సవం ఘనంగా నిర్వహించనున్నారు. రామప్ప దేవాలయం గొప్పతనాన్ని ప్రపంచ నలుమూలల వ్యాప్తి చేసేందుకు ప్రపంచ వారసత్వ దినోత్సవం జరుపనున్నారు. ఈ నెల 18న ప్రపంచ వారసత్వ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా అధికార యంత్రాంగం ముమ్మరంగా ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ ఎస్. క్రిష్ణ ఆదిత్య ఆధ్వర్యంలో అడిషనల్ కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్డి అశోక్ కుమార్‌తో కలిసి ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ విజయవంతం అయ్యేందుకు కృషి చేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు హ్యాండ్ క్రాఫ్ట్ స్టాల్స్, వెజిటేరియన్ స్టాల్స్ ఏర్పాటు చేయుట, ఆర్ అండ్ బి అధికారుల ఆధ్వర్యంలో వి.ఐ.పి, వి.వి.ఐ.పిలు, వాహన పార్కింగ్ కోసం వేరు వేరుగా బారికేడ్లు ఏర్పాటు చేస్తున్నారు. రామప్ప దేవాలయం ప్రాంగణంలో శానిటేషన్, పిచ్చి మొక్కలు తొలగించాలని, శుభ్రత పరిశుభ్రత పాటించాలని, పర్యాటకుల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్స్ ఏర్పాటుకు జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య ఆధ్వర్యంలో పర్యవేక్షణ జరుగుతుంది. విద్యుత్ శాఖ అధికారుల ఆధ్వర్యంలో రామప్ప దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందుటకు ఆలయ ప్రాంగణమంతా విద్యుత్ కాంతులతో అలంకరణ చేయడం, అంతరాయం లేకుండా నిరంతరం విద్యుత్ సరఫరా చేయుటకు ముందస్తుగా ప్రణాళికలు రూపొందించుకొని ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అప్పయ్య ఆధ్వర్యంలో ప్రథమ చికిత్స నిమిత్తం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయనున్నారు. అత్యవసర చికిత్స కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంచేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకుంటున్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా షార్ట్ సర్క్యూట్ అరికట్టేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అందుబాటులో ఫైర్ ఇంజన్ ఉంచేందుకు అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో తగిన చర్యలు తీసుకుంటున్నారు.

**ఉత్సవాలకు హాజరుకానున్న ప్రముఖులు**

ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా రామప్ప దేవాలయానికి ఈ నెల 18న ప్రముఖులు హాజరుకానున్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారక రామారావు, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు యువజన సర్వీసుల శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్ గౌడ్, పంచాయతీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, స్త్రీ శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, తెలంగాణ జలవనరుల అభివృద్ధి కమిటీ చైర్మన్ వీరమల్ల ప్రకాశ్ రావు హాజరుకానున్నారు. అలాగే సినీ ప్రముఖ హీరో చిరంజీవి, సంగీత దర్శకులు శివమణి, సింగర్ కార్తీక్, బలగం సినిమా టీం హాజరుకానున్నారు. వారసత్వ దినోత్సవం సందర్భంగా ఉదయం 5 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు పలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.





# గోపాల్ పూర్‌లో మహా చండీ యాగం

## హాజరైన మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి



**ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఏప్రిల్ 15:** మండలంలోని గోపాల్ పూర్ గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు క్రీస్తు శేసులు. బోయినపల్లి రామారావు కుమారుడు బోయినపల్లి శ్రీధర రావు గత 3 రోజులుగా మహా చండీ యాగంను నిర్వహించగా ప్రత్యేక అహ్వానితులుగా వచ్చిన మాజీ మంత్రి ఇనగాల పెద్ది రెడ్డి తో పాటు రెడ్డి వెలుమ జాతీయ అధ్యక్షులు జే రామారావు శనివారం హాజరయ్యారు. గ్రామస్తులు మహా ప్రభాతవార్త చండీ యాగాన్ని తిలకించేందుకు తండోప తండాలుగా వచ్చి తమ భక్తినతని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారులు భక్తులు బోయిని పల్లి రామారావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలి

## కలెక్టర్ సిక్తాపట్నాయక్



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:** ఓటర్ల జాబితా 2022-2023 మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను క్షేత్రస్థాయిలో పరిశీలించాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ సంబంధిత ఎన్నికల అధికారులకు ఆదేశించారు. శనివారం హనుమకొండ ఐడిఓసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితాపై అడీషనల్ కలెక్టర్ సంధ్యారాణి, ఈఆర్వో, ఏఈఆర్వోలు సంబంధిత ఎన్నికల సిబ్బందితో ఎన్నికల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్ జాబితా మధ్య కాలంలో తొలగించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనల మేరకు తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, సంబంధిత ఎన్నికల అధికారులు, పరిశీలించి, ఫోటో సిమిలర్ ఎంట్రీస్, షిఫ్టెడ్, డెత్, డబుల్ ఎంట్రీస్ క్షుణ్ణంగా పరిశీలించి, 15 రోజుల్లోగా పూర్తి స్థాయిలో రిపోర్ట్ ఇవ్వాలని ఆదేశించారు. ఎలాంటి ర్యలు లేకుండా తొలగించబడిన ఓటర్ల జాబితాను తిరిగి మరోసారి క్షేత్ర స్థాయిలో పరిశీలించి, అర్హులైన ఓటర్లను తిరిగి ఫారం 6 ద్వారా దరఖాస్తులను స్వీకరించి, ఓటర్ జాబితాలో నమోదు చేయాలన్నారు. చనిపోయిన ఓటర్లను మరోసారి పరిశీలించి ఫారం-7లో వివరాలు పూర్తి స్థాయిలో రికార్డు చేసి సమర్పించాలని ఆదేశించారు. బదిలీ ఓటర్లగా తొలగించిన వారి జాబితాలో ఒకవేళ వారు ఇక్కడే నివాసం ఉన్నట్లయితే మరోసారి ఫారం 6 ద్వారా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేయాలని, ఈ పూర్తి ప్రక్రియ పూర్తి చేయడంలో ఈఆర్వోలు, ఏఈఆర్వోలు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్డీవో వాసుచంద్ర, వరకాల ఆర్డీవో రాము, కలెక్టర్ ఎన్నికల సెక్షన్ సూపరిండెంట్ జ్యోతి, వరలక్ష్మి, అన్ని మండలాల తహసీల్దార్లు, డిప్యూటి తహశీల్దార్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీషిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

## పెద్ద ఎత్తున తరలి వచ్చిన భక్తులు
## సుమారు 5వేల మందికి అన్నదాన కార్యక్రమం
## హాజరైన ఎఎస్పీ, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్

**మంగపేట ఏప్రిల్15, ప్రభాతవార్త**

మంగపేట మండలంలోని కమలాపురంలో గత 12సంవత్సరాల క్రితం భక్తులు నిర్మించిన శ్రీషిరిడీ సాయిబాబా ఆలయం లో 12సంవత్సరాలు పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలో అడుగిడటంతో వార్షికోత్సవ కార్యక్రమాన్ని ఆలయ కమటీ వారు అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు ఉదయం నుండే పెద్ద ఎత్తున తరలి వచ్చారు. మంగపేట మండలంలోని అన్ని గ్రామాల నుండి భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం అంతా కిక్కిరిసి పోయింది. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమలాపురంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రక్కనే ఉన్న శ్రీషిరిడీ సాయిబాబా ఆలయంలో 13వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయం కాగడ హారతి, పుణ్యాహావచనం, నవగ్రహ మండపారాధన, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, నవగ్రహ హోమం, లక్ష్మీగణపతి హోమం, మధ్యాహ్నం హారతి కార్యక్రమాన్ని ఆలయ అర్చకులు నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈఅన్నదాన కార్యక్రమంలో సుమారు మండల ప్రజలు 5వేల వరకు వచ్చి ఉంటారని ఆలయ కమిటి వారు పేర్కొన్నారు. ఉదయం ఏటూర్‌నాగారం ఎఎస్పీ సిరిశెట్టి సంకీర్త హాజరయ్యారు. ఆయనకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో, మేళాలతో స్వాగతం పలికారు. అదే విధంగా ములుగు గ్రంధాలయ చైర్మెన్ పోరిక గోవింద్ నాయక్ హాజరై వార్షికోత్సవంలో పాల్గొన్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. సాయంత్రం గ్రామంలోని పురవీధుల్లో ఉత్సవ విగ్రహాన్ని ఊరేగించారు. అనంతరం ఆలయం ఆవరణలో పల్లకి సేవ నిర్వహించారు గ్రామంలోని భక్తులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో పూజారులు చుండూరు రామ సుబ్బారావు శర్మ, శ్రీభర్తిపూడి ఆంజనేయ శర్మ, శ్రీబెల్లంకొండ ఈశ్వర్‌ఆనంద్ శర్మ, శ్రీమారెళ్ళపూడి సతీష్ ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







# స్వాతంత్ర్య సమరయోదురాలు కమలమ్మ మృతి

**నడికూడ,ప్రభాతవార్త:** నడికూడ మండలం పులిగిల్ల గ్రామంలో స్వాతంత్ర సమర యోదురాలు వెల్లండి కమలమ్మ వయస్సు 87 శనివారం ఉదయం మృతి చెందింది. మృతురాలికి ఒక కొడుకు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. స్వాతంత్ర్య సమరయోదురాలు మృతి పట్ల గ్రామంలోని పలువురు సంతాపం తెలిపారు.

